


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 27 జూలై 2025

పేజీలు - 10


## నేర నియంత్రణకు.. కృషి చేయాలి




### అంకిత భావంతో విధులు నిర్వహించండి

### నేర సమీక్ష సమావేశంలో డిఐజి కోయ ప్రవీణ్

కడప క్రైమ్ మేజర్ న్యూస్ :

మాదక ద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్ట వేయాలని కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ తెలిపారు, శనివారం జిల్లా పరిషత్ సభా భవనంలో జిల్లా కలెక్టర్, జిల్లా జడ్జి రమేష్, ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి డిఐజి కోయ ప్రవీణ్ జిల్లాలోని డిఎస్పి లు, సిఐ లు ఎస్ఐలతో అన్ని ప్రభుత్వ శాఖల ఇన్చార్జిలతో కలిసి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు, పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు, శాంతి భద్రతలను పరిరక్షణలో భాగంగా పోలీసులు సీరియస్ గా పని చేస్తే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం ఉండదని తెలిపారు జిల్లా లో ఫ్యాక్షన్ గ్రామాలలో ప్రశాంతమైన వాతావరణ కోసం అందరికీ కౌన్సిలింగ్ చేయాలన్నారు అలాగే డిజిటల్ అరెస్టులు సైబర్ క్రైమ్ మత్తు పదార్థాల లాంటి వాటిపైన ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు, జిల్లాలో అల్లర్లు జరగకుండా డ్రోన్ కెమెరాల నిఘాతో విజిబుల్ పోలిసింగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు బాధితులు పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తే న్యాయం జరిగేలా పనిచేయాలయ్యాలన్నారు, సాంకేతిక నైపుణ్యము బాగా పెంచుకోవాలని డీఐజీ సూచించారు అనంతరము జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇలాంటి సమావేశము నిర్వహించడము చాలా సంతోషంగా ఉందని అన్నారు పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఏదైనా కేసుకు సంబంధించి కావలసిన సాక్షాదారుల కోసం సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలన్నారు, పోలీస్ శాఖ ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలోని అనేక ప్రాంతాలలో ఉన్న మట్కా గంజాయ్, ఎర్రచందనం, లాంటి పైన దృష్టి సాదించి పూర్తిగా నిర్మూలించాలని వారికి సూచించారు, చిన్నపిల్లలు మహిళలపై ..మిగతా 2పేజీలో

## గండి క్షేత్రంలో శ్రావణ శోభ

2లో



ప్రత్యేక అలంకారంలో దర్శనమిస్తున్న అంజన్న..

చక్రాయపేట, మేజర్‌న్యూస్ :

చక్రాయపేట మండలం మారెళ్ళ మడక గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయానికి భక్తుల పోటెత్తారు. మొదటి శ్రావణ శనివారం కావడంతో ఆంజనేయ స్వామి దర్శించుకోవడానికి తెల్లవారుజామున నుండే భక్తులు క్యూ లైన్‌లలో వేచి చూస్తున్నారు.

## అభివృద్ధి కనిపించ లేదా.?



### కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సూటిప్రశ్న

### వైసీపీ నాయకులు నీచ రాజకీయాలు మానండి

### రాజకీయ పబ్బం గడుపుకునేందుకే వైసీపీ ఆరోపణలు చేస్తోంది

### ప్రజలు అన్ని గమనిస్తున్నారు..

కడప - మేజర్ న్యూస్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి వైసీపీ నేతల కళ్ళకు కనిపించడం లేదా? అంటూ కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి ప్రశ్నించారు. కొప్పర్తి పారిశ్రామిక వాడకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.2200 కోట్లు కేటాయించి ఇప్పటికే రూ.1000 కోట్ల పనులకు సంబంధించి టెండర్లు కూడా పూర్తయ్యాయని చెప్పారు. శనివారం కడప నగర సమీపంలోని పుత్తా ఎస్టేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చైతన్య మీడియాతో మాట్లాడారు. కొంత మంది వైసీపీ నేతలు ఎమి అభివృద్ధి జరిగిందని అడుగుతున్నారు. వారి కళ్ళకు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కనిపించడం లేదా? అన్నారు. జిల్లాకే తలమానికమైన కమలాపురం నియోజక వర్గంలోని కొప్పర్తికి ప్రభుత్వం రూ.2200 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.వెయ్యి కోట్లకు టెండర్లు పూర్తయ్యాయి. పనులు ప్రారంభవుతున్నాయి. కొప్పర్తి నుంచి ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ తరలిపోతోందని ప్రచారం చేశారు. కానీ ఎక్కడికి తరలిపోలేదు. గత ప్రభుత్వంలో టెక్నాలజీ సెంటర్‌కు భూమి బదలాయింపు కూడా జరగలేదు. ప్రస్తుతం ఇటీవల సీఎం చంద్రబాబు సహకారంతో తాను ప్రత్యేక చొరవ తీసుకుని టెక్నాలజీ సెంటర్‌కు భూమిని బదలాయింపు చేయడం జరిగింది. ప్రస్తుతం డీపీఆర్ రెడీ చేస్తున్నారు. గత ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ నిర్మాణం కోసం మూడు సార్లు శంఖుస్థాపన చేశారు. అడుగు ముందుకు పడలేదు. కానీ సీఎం చంద్రబాబునాయుడు చెప్పినట్లు స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అందుకే స్టీల్‌ప్లాంట్‌ను ప్రారంభించి తీరుతామని ఎమ్మెల్యే చైతన్యరెడ్డి స్పష్టం చేశారు. నిరుద్యోగులకు అండగా నిలవాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేపట్టింది. ఇప్పటికే 16వేల టీచర్ పోస్టులను భర్తీ చేసేందుకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు ..మిగతా 2పేజీలో



కడప జిల్లాలో బీజేపీకి బలమైన పునాది ఉంది. క్షేత్రస్థాయిలో కరుడుకట్టిన కార్యకర్తలున్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం నిజాయితీతో, నిబద్ధతతో పని చేసే గ్రామ, మండల స్థాయి నేతలున్నారు. కానీ...

## జారుడుబండపై కమలం!

### సంస్థాగత సమస్యలతో సతమతమవుతున్న బీజేపీ

### పార్టీ బలోపేతానికి అవకాశాలు అందిపుచ్చుకోవడంలో విఫలం

### ఉన్న నేతల మధ్య కొరవడిన సమన్వయం

### బీజేపీపై టీడీపీ నేతల తొక్కుడు రాజకీయం

### నేడు తొలిసారి కడపకు రానున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పడుతూలేస్తూనే సాగుతోంది. పార్టీని బలోపేతం చేసే దిశగా అగ్రనేతలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో బలమైన శక్తిగా మారేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందులో భాగాంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు మిగతా 2పేజీలో

కడప బ్యూరో - మేజర్ న్యూస్

'సారథ్యం' పేరుతో ఈ నెల 27 నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటనకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ శ్రీకారం చుట్టారు. వికసిత్ భారత్ కోసం కార్యకర్తలను సారథులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఈ పర్యటన చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కడప జిల్లా నుంచే ఈ కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నారు. అందులో భాగాంగా ఆదివారం మాధవ్ కడపకు రానున్నారు. ఆయన పర్యటనకు సంబంధించి బీజేపీ నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర కమలదళ సారథి హెూదాలో మొదటి సారి కడపకు వస్తున్న ఆయనకు ఘనస్వాగతం పలకడంతో పాటు నగరంలో రోడ్‌షో నిర్వహిస్తున్నారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. అయితే కడప జిల్లాలో పార్టీ అంతాబాగానే ఉందని భావిస్తున్నా ఆశించిన మేరకు ముందడుగు పడటం లేదు. అవకాశాలు ఉన్నా అందిపుచ్చుకోవడం లేదు. నాయకత్వ లేమితో ఆపార్టీ జారుడుబండపై పాకుతోంది. అంగుళం ముందుకు ఆరడుగులు కిందకు పడుతోంది. రాష్ట్ర అధ్యక్షులు మారుతున్నా జిల్లా నేతల పనితీరులో మార్పు కనిపించడం లేదు.

## రెడ్ బుక్ రాజ్యాంగమంటే రాజకీయ కక్షలా?

### టిడిపి పేదల కడుపు కొట్టే రాజకీయం చేస్తోంది

### సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి

### పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి

2లో



దువ్వూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగ మంటే రాజకీయ కక్షలా అని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిలు ..మిగతా 2పేజీలో

## అభివృద్ధి కనిపించ లేదా?

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేశాము. త్వరలో ఉద్యోగాలు వస్తాయి. ఇక రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి కూడా కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. కానీ కొంత మంది వైసీపీ నేతలు రాజకీయ ప్రయోజనాల కోసం సీఎం చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారు. మీపార్టీ నాయకుడి మెప్పుపొందేందుకు కార్యక్రమాలు చేసుకోండి. అలా కాకుండా గతంలో మీకు రాజకీయ బిక్షపెట్టిన చంద్రబాబుపై విమర్శలు చేయడం తగదని పరోక్షంగా వైసీపీ నేత ఎస్వి.సతీష్‌రెడ్డిని ఉద్దేశించి ఎమ్మెల్యే విమర్శలు చేశారు. వైసీపీ నేతలు హుదాగా వ్యవహరించి అభివృద్ధికి సంబంధించి సూచనలు చేస్తే స్వీకరిస్తాం. అలా కాకుండా మా అధినేత బాబును విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే తెలిపారు. తమపై కేసులు పెడతారనే భయంగా ఉందని కొంత మంది వైసీపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. కానీ అవినీతి, కుంభకోణాలు, వైయస్ వివేకా హత్య నేపథ్యంలో వారికి భయం ఉండటం సహజమే. అయితే ఆ భయాన్ని టీడీపీ నేతలపై ప్రభుత్వంపై దిద్దాలని ప్రయత్నిస్తే ఎలా అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఇటీవల వెలుగు చూసిన మద్యం కుంభకోణంలో రూ.3,500 కోట్ల అవినీతి జరిగితే దానిపై కూడా వైసీపీ నేతలు ప్రేలాపనలు చేస్తున్నారు. అవినీతి చేసిన వారకి శిక్ష తప్పదు. కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్ని కుంభకోణాలను వెలికితీస్తామన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు బుద్దిగా ఉండాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి సలహాలు, సూచనలు చేయండి. అంతేకానీ ఆరోపణలు, విమర్శలతో నీచరాజకీయాలు చేస్తే ప్రజలు క్షమించరని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చెప్పారు.

# జారుడుబండపై కమలం!

(మొదటి పేజీ తరువాయి)

పీవీఎన్ మాధవ్‌కు కట్టబెట్టారు. దీంతో అధ్యక్ష హోదాలో జిల్లా స్థాయి పర్యటనలు చేసి పార్టీ స్థితిగతులు తెలుసుకునేందుకు మాధవ్ శ్రీకారం చుట్టారు. 'సారథ్యం' పేరుతో ఈనెల 27 నుంచి తొలిదశ పర్యటన వైఎస్సార్ కడప నుంచి ప్రారంభించారు. అనంతరం 28న నంద్యాల, 29న కర్నూలు, 30న అనంతపురం, 31న శ్రీసత్యసాయి జిల్లాల్లో సాగుతుందన్నారు. రెండో విడత పర్యటన ఆగస్టు 4న పల్నాడులో ప్రారంభమవుతుంది. పార్టీ అధ్యక్షుడు మాధవ్ ఆదివారం కడపలో బీజేపీ శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమై పార్టీ పరిస్థితిపై చర్చిస్తారు. మేధావులతోనూ సమావేశం అయ్యే అవకాశం ఉంది. వాస్తవానికి కడప జిల్లాలో బీజేపీకి బలమైన పునాది ఉంది. క్షేత్రస్థాయిలో కరుడుకట్టిన కార్యకర్తలున్నారు. పార్టీ సిద్ధాంతాల కోసం నిజాయితీతో, నిబద్ధతతో పని చేసే గ్రామ, మండల స్థాయి నేతలున్నారు. కానీ వీరిని సరైన మార్గంలో నడిపించి పార్టీని బలోపేతం చేసే నాయకత్వలేమి స్పష్టంగా కనిపిస్తోంది. ఫలితంగా పార్టీ మనుగడ కోసం పోరాడాల్సి వస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ జమ్మలమడుగు, బద్వేల్ అసెంబ్లీ స్థానాలను కూటమి బీజేపీకే కేటాయించింది. దీంతో బీజేపీ నేత మాజీ మంత్రి సి.ఆదినారాయణ రెడ్డి జమ్మలమడుగులో పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కొనసాగుతున్నారు. ఆదినారాయణ రెడ్డి వ్యక్తిగత ఇమేజ్ ప్రధాన కారణమైతే బీజేపీ, టీడీపీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురాగలగడంతోనే ఆయన గెలిచారన్నది సుస్పష్టం. ప్రస్తుతం ఆయనే జిల్లా బీజేపీకి పెద్ద దిక్కు. బద్వేల్‌లో ఇది సాధ్యం కాలేదు. అక్కడ బీజేపీ – టీడీపీకి సమన్వయం లేకనే పరిస్థితి తారుమారై ఓడిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడుగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి కొనసాగుతున్నారు. జిల్లాలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు సింగారెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, హిందూపురం నియోజక వర్గ ఇంఛార్జి బాలకృష్ణ యాదవ్, కడప పార్లమెంటు నియోజక వర్గ ఇంఛార్జి బొమ్మన సుబ్బరాయుడు వంటి నేతలున్నా ఆశించిన ఫలితం కనిపించడం లేదు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుంది ఫరిస్థితి. క్షేత్రస్థాయికి పార్టీని తీసుకెళ్ళలేకున్నారు. పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలున్నా వారిని సమన్వయం చేసుకునే నాయకత్వం జిల్లాలో కొరవడింది. రాష్ట్ర నేతలు జిల్లా పర్యనకు వస్తే తప్ప జిల్లా నేతలు కనిపించడం లేదు. విజిటింగ్ నేతలుగా కొనసాగుతున్నారు. ఇక కార్యకర్తలకు అడ్రస్ దొరకరు. ఉన్న నేతల మధ్య కూడా సమన్వయం లేదు. ఆధిపత్యపోరు సాగుతోంది. కొందరు కూటమిలోని టీడీపీ నేతలకు అనుకూలంగా వ్యవహరిస్తుంటే మరికొందరు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు. దీంతో బీజేపీ – టీడీపీ మధ్య తొక్కుడు రాజకీయం సాగుతోంది. ఈ విషయాన్ని ఇప్పటికే జిల్లా బీజేపీ నేతలు పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్ళారు. కానీ రాష్ట్ర స్థాయి అవసరాల దృష్ట్యా పెద్దలు నోరుమెదపలేని పరిస్థితి. చివరకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో కూడా రెండు పార్టీల మధ్య వివాదం సాగుతోంది. సొంతంగా పార్టీ కార్యక్రమాలు ఎప్పుడో మరిచారు. ఫలితంగా పార్టీ జిల్లాలో బలపడటం ఎలా ఉన్నా ఉన్న శ్రేణులు జారుకుంటున్నారు. కడప, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్ నియోజక వర్గాల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. అయినా స్థానిక బీజేపీ నాయకులు పట్టించుకోవడం లేదు. ఇలా.. జిల్లాలో బీజేపీ పరిస్థితి జారుడు బండపై పైకి ఎక్కలేక కిందకు పడుతూనే ఉంది. పార్టీకి బలమైన పునాదులున్నా నేటికి ఉనికికోసమే పోరాడాల్సి వస్తోంది. ఎక్కడ లోపం ఉందో అంతుచిక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో బీజేపీ రాష్ట్ర నూతన దళపతి మాధవ్ కడపలో పర్యటిస్తున్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు సంస్థాగతంగా ఉన్న తప్పులను సరిదిద్ది.. శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేసి ముందుకు నడిపిస్తారని ఆశిద్దాం.!

## రెడ్ బుక్ రాజ్యాంగ మంటే రాజకీయ కక్షలా?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. శనివారం దువ్వూరు మండలం ఇడమడక గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శ్రీకాంత్ బావ వీరభద్రుడు డాబా కూల్చివేత పై కేవలం రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా రాజకీయ కక్షతో 40 సంవత్సరాలుగా ఎవరికి అభ్యంతరం లేకుండా జీవిస్తున్న రెండు కుటుంబాల పైనే చర్యలు తీసుకోవడం, అధికార పార్టీ నాయకులకు, అధికారులకు పద్ధతి కాదు అని,స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఆదేశాలతో రెవెన్యూ పోలీసు సిబ్బంది డాబాను కూల్చారు అని కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టి పల్లె రఘురామిరెడ్డి లు పేర్కొన్నారు. మండల పరిధిలోని హైవే రోడ్డు పక్కన గల వైసిపి నాయకులు శ్రీకాంత్ బావ వీరభద్రుడు డాబాను ఇటీవల అధికారులకు కూల్చడంతో ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైకాపా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీ కెనాల్,దేవాదాయ శాఖ,జాతీయ రహదారి అధికారులతో నోటీసులు ఇప్పించి,ఆయా శాఖలకు అభ్యంతరాలు లేకపోయినా ఎన్ని విధాల పాచికలు వేసినా,ఏమి చేయలేకపోయామనే అక్కస్సుతో రాజకీయ కక్షలో భాగంగా రెవెన్యూ, పోలీస్ అధికారులను పురమాయించి అధికార దర్పంతో స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ బలవంతంగా కూల్చి వేయించారు. స్థానిక ఎమ్మెల్యే కడుపు కొట్టే రాజకీయం చేస్తున్నారు. తప్పుడు రాజకీయాలు కడుపు కొట్టే రాజకీయాలు మానుకోమని,ఇది మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు. ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలం చెందిందన్నారు. సూపర్ సిక్స్ అని అధికారంలోకి వచ్చి ఏ హామీని అమలు చేయలేదన్నారు. అమలు చేస్తున్న పెన్షన్లలో కూడా కోతలు విధించి 14 నెలలలోనే 5 లక్షల మంది పెన్షన్లకు కోత విధించింది తగ్గించారు. పెన్షన్లు ఇచ్చే ఉద్దేశంతో ప్రతి నెల ఏదో ఒక జిల్లాకు పర్యటించి ఒకరికో ఇద్దరికో నాలుగు వేల పెన్షన్లు ఇచ్చేందుకు, రాష్ట్ర ఆదాయం నుంచి రెండు కోట్లు రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కి పబ్లిసిటీ పిచ్చి పరాకాష్టకు చేరుకుంది. ఇది సబబు కాదు. ప్రజల సొమ్మును అన్యాయంగా వృధా చేస్తున్నారు. ఫ్రీ బస్సును అమలు చేయలేదు,ఆడబిడ్డకు సంవత్సరానికి 18000 ఇస్తామన్న హామీని అడిగితే వారి మంత్రి ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్ముకున్నా ఇవ్వలేము అని అనడం దారుణమన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చేటప్పుడు తెలవదా గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి కోవిడ్ వచ్చినా రాష్ట్ర ఖజానాకు ఆదాయం లేకున్నా కారణాలు వెతకకుండా ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా నవరత్నాలలో భాగంగా ప్రతి దానిని నెరవేర్చారు. గత ప్రభుత్వ కాలంలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుంది మరో సోమాలియా అవుతుంది అన్నారు. నేడు కేవలం 14 నెలల లోనే రెండు లక్షల కోట్లు అప్పు చేశారు. ఇప్పుడు రాష్ట్రం ఏమవుతుందో ప్రజలు ఆలోచించాలిఅని అన్నారు. అప్పు చేసినా కూడా సంక్షేమ పథకాలు అమలు చేయలేని అసమర్థ నాయకుడు చంద్రబాబు. అసమర్థ ప్రభుత్వం ఇది. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్నందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు ఎక్కడికి వెళ్లిన ప్రజల నుండి జగన్కు వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.మాజీ ప్రభుత్వ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, సంబటూరు ప్రసాద్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పిటిసి సభ్యులు మెరువ కృష్ణయ్య యాదవ్, వైసిపి నాయకులు నగిరి శ్రీకాంత్ రాయ ల్, కడ్డీల నాగరాజు, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఎంపీటీసీలు, ఇడమడక గ్రామ మహిళలు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు కృషి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)






జరుగుతున్న దాడులను నిఘా పెట్టి పూర్తిగా అరికట్టేందుకు కృషి చేయాలన్నారు, నేర నియంత్రణ కోసం పూర్తిస్థాయిలో సాంకేతికతను వినియోగించుకోవాలని వారికి సూచించారు, పోలీస్ శాఖ అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లడం వల్ల జిల్లాలో పూర్తిగా నేర నియంత్రణ చేసేందుకు అవకాశం ఉందని వారికి తెలిపారు, ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టులు సైబర్ క్రైమ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నాయని వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు, అనంతరం జడ్జి రమేష్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు నిరంతరం వారికి కావలసిన చట్టాలపై అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు, ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు పోలీసులను ఆచరిస్తారు వాటి నిజాల కోసం పూర్తిగా సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు, అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సాంకేతికతను వినియోగించి నేరాల కట్టడికి బాగా పని చేయాలన్నారు పోలీస్ స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాలు పనితీరు సక్రమంగా ఉండాలన్నారు.అవసరమైన చోట పిడి యాక్టు బైండోవర్లు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేయాలని ఆదేశించారు డ్రంక్ అండ్ డ్రైవ్ ఓపెన్ డ్రింకింగ్ యాంటీ యూటీజింగ్ తనిఖీలను డ్రోన్ కెమెరాలతో మెరుగుపరచుకోవాలన్నారు ప్రాపర్టీ కేసుల్లో నిందితుల వేలిముద్రలను సేకరించి చేదించాలన్నారు కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రైల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు కేసుల గురించి ఆరా తీసారు, పోస్టర్ ఆవిష్కరణ, ఈగల్ టీం ఆధ్వర్యంలో గంజాయి కి డ్రగ్స్ కి గుడ్ బై చెబుదాం మాదకద్రవ్యాల వినియోగాన్ని కట్టడి చేయాలని పోస్టర్ను డీఐజీ ఎస్పీ ఆవిష్కరించారు జిల్లాలో గంజాయి వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. సమావేశం అనంతరం డిఐజిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా శాలువా కప్పి అందించారు, అనంతరం డిఐజి జిల్లా కలెక్టర్ ను జిల్లా ఎస్పీని జిల్లా జడ్జిని శాలువా కప్పి సన్మానించారు,

## గండి క్షేత్రంలో శావణ శోభ

(మొదటి పేజీ తరువాయి)

చక్రాయపేట మండలం మారెళ్ళ మడక గ్రామంలో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి ఆలయానికి భక్తుల పోటెత్తారు. మొదటి శ్రావణ శనివారం కావడంతో ఆంజనేయ స్వామి దర్శించుకోవడానికి తెల్లవారుజామున నుండే భక్తులు క్యూ లైన్ లలో వేచి చూస్తున్నారు. ప్రత్యేక పుష్పాలంకరణలో ఆంజనేయస్వామి భక్తులకు దర్శనమిస్తున్నారు. గండి క్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుచుండడంతో ఇతర ప్రాంతాల నుండి భక్తులు పాదయాత్రగా గండికి స్వామివారి మూలవిరాట్ దర్శనం కల్పించకపోవడంతో కొందరు భక్తులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక వేంపల్లి సమీపం లోని పాపాగ్ని నది తీరం ఎద్దుల కొండపై వెలసిన శ్రీ వృషభ చలేశ్వర స్వామి విగ్రహాన్ని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి విశేష అలంకరణ భక్తులను ఆకట్టుకుంటుంది. ఆలయ ప్రాంగణం లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గట్టి పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేశారు..

## స్మార్ట్ మీటర్లు వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్లలోని సిపిఎం కార్యాల యం ఆవరణంలో శనివారం మండల కమిటీ ఆధ్వర్యంలో మా ఇంటికి స్మార్ట్ మీటర్ వద్దు కరెంటు చార్జీలు తగ్గించాలి అంటూ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ మాట్లాడుతూ అదాని కంపెనీతో సేకి ఒప్పందం రద్దు చేయాలన్నారు. ప్రజలపై విద్యుత్ భారాలు వేయడంలో వైసీపీ బాటలో కూటమి ప్రభుత్వం నడుస్తుందన్నారు. విద్యుత్ చార్జీల మోత వెనుక బాబు ఆదాని కిట్ ప్రోకో అవినీతి ఉందన్నారు సోలార్ విండో విద్యుత్ యూనిట్ 4.75 పైసలు నుండి 7 రూపాయల వరకు, 25 సంవత్సరాల ఒప్పందం ప్రమాదకరమన్నారు సెల్ ఫోన్ రీఛార్జ్ మాదిరిగా విద్యుత్ రీఛార్జ్ ఆదానికి ప్రభుత్వం అనుమతించింది అన్నారు. స్మార్ట్ మీటర్ల కు వ్యతిరేకంగా చేపట్టే సంతకాల సేకరణ కార్యక్రమంలో మండలంలోని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గౌసియా బేగం మండల కమిటీ సభ్యులు బిబి శ్రీనివాసులు నూట్ మేరీ ఓబులమ్మ ఖాజా వెంకటమ్మ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## దేవిరీలతో చెన్నకేశవుని గ్రామోత్సవం

ప్రారంభమైనవెల్లాల శ్రావణమాసఉత్సవాలు
అలరించిన భజన సంకీర్తనలు



రాజుపాళెం, మేజర్‌న్యూస్: త్రేతా యుగం నాటి చరిత్ర అతి పురాతనవెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి శ్రావణమాస ఉత్సవాలు మొదటిశనివారం ఘనంగా జరిగాయి జిల్లా నలుమూలల నుంచే కాకుండా నంద్యాల, అనంతపురం జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు ఇక్కడ కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామికి శ్రావణమాస ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిర్వహించారు ధ్యాన మందిరంలో గోపాయ పల్లె మహిళలభజన బృందం ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి స్వామివారి భజన సంకీర్తనలు భక్తుల గోవింద నామ స్మరణలతో వెల్లాల క్షేత్రం మారు మోగింది అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకి వాహనంలోకూర్చుండబెట్టి పూజలు నిర్వహించారు అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు భజన సంకీర్తనలతో ఆలయ మాడవీధుల్లో స్వామివార్ల గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారి పల్లకి వాహనాన్ని భక్తులు లాగుతూ తనయత్వం పొందారు ఇక్కడికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం వెనుక భాగాన దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు శ్రావణమాస ఉత్సవాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ ఈవో కె. వి.రమణ మండల టిడిపి నాయకులు దుద్దేలసుబ్బిరెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ సుంకు గారి రామసుబ్బారెడ్డి అశోక్ మహారాజ్ రెడ్డి భూపాల్ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం... గురి పెట్టు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్ : కడప జిల్లా అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశానికి హాజరైన నేపథ్యంలో పోలీస్ అధికారులకు ఫైరింగ్‌లో ప్రాక్టీస్ ను కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ శనివారం నగర శివార్లలోని ఫైరింగ్ రేంజ్‌లో ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ డి.ఎఫ్.ఓ వినీత్ కుమార్ ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఎస్.ఐ, సి.ఐ, డి.ఎస్.పిలకు ఫైరింగ్‌లో మెళకువలను డి.ఐ.జి వివరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్ ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, జిల్లాలోని డి.ఎస్.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

## లింగాపురం ఏపీ పిఏసిఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



లింగాపురం ఏపీ పిఏసిఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: మండలంలోని లింగాపురం గ్రామం ఏపీ రైతు సహకార సంఘం చైర్మన్ గా సిద్దారెడ్డి నాగముని రెడ్డి మరియు డైరెక్టర్లుగా లక్ష్మీనారాయణమ్మ, రామకృష్ణ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ముందుగా నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సొసైటీని అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నవరం రాంమోహన్ రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, లింగాపురం సొసైటీ అధికారులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి

టీఎన్‌వీకేఎస్ అసోసియేషన్ రీజినల్ సెక్రటరీ కేతు శివప్రకాష్ రెడ్డి



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని టిఎన్ వికేఎస్ రీజినల్ కార్యదర్శి కేతు శివ ప్రకాష్ రెడ్డి కోరారు. శనివారం విజయవాడ మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయం నందు టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురాం రాజును కలిసి ఏపీ జెన్కో కాంట్రాక్టు తరపున వినతి అందించారు. ఈ సందర్భంగా కేతు శివప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. చాలా సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస గుర్తింపు కార్డు కూడా ఇవ్వలేదని వాపోయారు, తక్షణమే వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేసి వారి సమస్యలను పరిష్కరింప చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఏపీడిసిఎల్ కృష్ణపట్నంలో ఉన్న 39 మంది ఉద్యోగులను పర్మినెంట్ చేసిన విధంగా డాక్టర్ ఎంవీ ఆర్ ఆర్టిపిపీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే రిటైర్మెంట్ అయిన కాంట్రాక్టు కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే అందించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల నుండి సానుకూలంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రఘురాంరాజు విని ఈ విషయంపై సీఎం చంద్రబాబు ,మంత్రి నారా లోకేష్ తో చర్చించి సమస్యల పరిష్కరింపకు ప్రయత్నం చేస్తామని ఆయన భరోసా ఇచ్చినట్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌వికేఎస్ సభ్యులు ఫకూర్ భాష, ఖాజా, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## వీర జవానుల సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకం

ఘనంగా "కార్గిల్ విజయ దివస్"



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శామ్యూల్ డేవిడ్ రాజ్ అధ్యక్షతన "కార్గిల్ విజయ్ దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత వీర జవానుల వీరోచిత పోరాటం, వారి యొక్క దేశభక్తి నేటి విద్యార్థులలో రావాలని, సైనికుల యొక్క గొప్పతనాన్ని, వారి యొక్క త్యాగనిరతిని, వారు దేశానికి చేస్తున్న ఎనలేని సేవలను తెలిపారు. 1999లో పాకిస్తాన్ చొరబాటుదారుల నుండి భారత ఆర్మీ కాశ్మీర్ ను రక్షించిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత వీర జవానులకు జోహార్లు తెలుపుతూ, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అలాగే అమరులైన వీర జవాన్ల ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తుల వెలిగించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు వెంకటరావు, సబితా శోభన్ బాబు, ఈశ్వరయ్య, మల్లికార్జున, హరిబాబు, రవిచంద్ర, గుర్రమ్మ మోహన్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నమరాజుపల్లెలో సుపరిపాలనలో తొలి అడుగు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆదేశాల మేరకు శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చెన్నమరాజు పల్లె టిడిపి నాయకులు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వాటిని పై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో రాజు వారి బలరాముడు, మేకల వెంకటసుబ్బయ్య, పేరం గంగయ్య, బత్తల రాజా, బాల గురవయ్య, వెంకటేష్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాచమల్లును సన్మానించిన నాయకులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రొద్దుటూరు పట్టణ ఉపాధ్యక్షులుగా పట్టణ వైసీపీ నాయకులు గంజికుంట ఆంజనేయులుని నియమించినందుకు గాను మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని శనివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ప్రొద్దుటూరు మండలం కల్లూరు గ్రామానికి చెందిన నాయకులు కల్లూరు నాగేంద్రారెడ్డిని నియమించుటకు అన్ని విధాలుగా సహకరించిన మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని వైఎస్ఆర్సిపి నాయకులతో పాటు కలిసిన కల్లూరు నాగేంద్రరెడ్డి కృతజ్ఞతలు తెలియజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అదేవిధంగా వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయం నుండి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం వాసు దేవపురం గ్రామానికి చెందిన బీటీ.మల్లారెడ్డి మండల రైతు విభాగం అధ్యక్షులుగా, బి.ఉమామహేశ్వర్ రెడ్డి (సర్పంచ్) రైతు విభాగం ఉపాధ్యక్షులుగా, యువజన విభాగం సెక్రటరీగా కే.మోహన్ ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి స్వగృహమునకు వెళ్లి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు కడప జిల్లాకు రానున్న భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడు పి వివిఎన్ మాధవ్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా సామాన్య కార్యకర్తకి అండగా వుండేదుకు ఆదివారం కడప జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన జరగనుందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, బిజెపి పట్టణాధ్యక్షులు వంకదారి నరేంద్ర రావు తెలిపారు. శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణ కార్యాలయంలో ఈ విషయమై సమీక్ష సమావేశం నిర్వహించారు. కడప జిల్లాలోని బిజెపి రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా స్థాయి నాయకులు మండల అధ్యక్షులు అన్నీ మోర్చాల నాయకులు, మండల కమిటీ నాయకులు ప్రత్యేకంగా క్రియాశీలక సభ్యులు తప్పకుండా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమానికి ఉదయం 7-30 గంటలకు, 8:30 గంటలకు వైఎంఆర్ కాలనీలోని బిజెపి పట్టణ కార్యాలయం నుండి బస్సులు బయలు దేరునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం కుమారి, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, ముత్యాల శ్రీ శ్రీ, శివ నాగిరెడ్డి, కార్యదర్శులు హరికృష్ణ, చిన్న, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయుని సేవలో టిడిపి నాయకులు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: శ్రావన మాసం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రథమ శనివారం స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆ సం రఘురామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుల గండ్లూరు రమణ, చెన్నామారాజుపల్లె వెంకటసుబ్బయ్య, సుధాకర్ యాదవ్, దస్తగిరిరెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు

**ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి**

శిరిగిరెడ్డి శ్రీలత, W/o. సుధాకర్ రెడ్డి డోర్.నెం. 41/799-1, శంభురాపురం, చిన్నచౌకు, కడప, వైఎస్ఆర్ జిల్లా, అయిన నేను మా అత్తగారు (లేట్ జయశీలమ్మ పేరుపైన వున్నటువంటి ఇంటి డాక్యుమెంట్స్ Link No. 2157/1969 Book-1, Volume-700, Pages 439 to 440 Registerd at O/o Sub Regiser. ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ 24.07.2025వ తేదీన శంభురాపురంలోని మా ఇంటి నుండి పుట్లంపల్లె బుద్ధటౌన్ షిప్ నందు గల Sub Regiser Office నకు వెళ్లుండగా మిస్‌అయినవి. కావున ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు పై అడ్రసులో కాని ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయవలెను. సెల్.నెం. 7995051619

# చెట్లు పర్యావరణ ప్రగతికి మెట్లు

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** చెట్లు పర్యావరణ ప్రగతికి మెట్లని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ విభాగం-6 అధికారి డా. కోనప్ప ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చిదనం అత్యవసరమన్నారు. అలాగే ప్రతి విద్యార్థి ట్రిపుల్ ఐటీలో చేరిన మొదటి ఏడాదే ఒక్కొక్క మొక్క నాటాలని సూచించారు. అంతేకాకుండా వీటి సంరక్షణపై బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, క్యాంపస్ మెయింటనెన్స్ పవన్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.63 వేలు వితరణ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు ఆర్టీసీ కానిస్టేబుల్ కేవిజి ప్రశాంతి అకాల మృతి పట్ల పలువురు సహచరులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సిబ్బంది మానవత్వంతో స్పందించి ఔదార్యం. చూపి రాష్ట్ర విజిలెన్స్ విభాగం జనరల్ సెక్రెటరీ టి. వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రూ. 63 వేలు వారి కుటుంబానికి అందజేశారు.ప్రశాంతి అకాల మరణం పై వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి విజిలెన్స్ విభాగ ఎస్సై షేక్ అబ్దుల్ సలాం, కానిస్టేబుల్ గుండ్లకొండ రవి, విద్యాసాగర్ రెడ్డి, రంగనాథ్, సంజీవ రాయుడు, శ్రీలత, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిసి రోడ్డుపై అక్రమ కట్టడాలను తహసిల్దార్ ఆధ్వర్యంలో కూల్చివేత




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** సిమెంట్ రోడ్డుపై అక్రమంగా నిర్మించిన గోడ కట్టడాలను వల్లూరు తాహశీల్దార్ శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జెసిబి సహాయంతో తొలగించారు కోట్లూరు గ్రామ పంచాయతి పరిధిలోని భాకరాపురం గ్రామంలో సిమెంట్ రోడ్డుపై అక్రమ కట్టడాలతో ఆ కాలని ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారింది ఈ అక్రమ కట్టడాలపై ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాహశీల్దార్ చర్యలు తీసుకున్నారు ఇటీవల కాలంలో ప్రజలు అందిస్తున్న ఫిర్యాదులపై తాహశీల్దార్ శ్రీవాణి ఆ సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం దుగ్గాయిపల్లి వీవర్స్ కాలని స్మశాన వాటిక స్థలం అటవీశాఖ పరిధిలో ఉందని ఆ స్థలాన్ని కంచెవేసి తాళం వేయడంతో తాహశీల్దారు జిల్లా రెవిన్యూ ఉన్నతాధికారులు అటవీ శాఖ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించారు అక్కడి ప్రజల నుంచి తాహశీల్దారు ప్రశంసలు అందుకున్నారు రెవెన్యూ అంశాలు సమస్యలు పరిష్కరించడంలో తాహశీల్దార్ శ్రీవాణి వెంటనే చర్యలు చేపడుతున్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల సర్వే, వీఆర్వోలు పాల్గొన్నారు.



# రిమ్స్‌లో ప్రతి శనివారం అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం రోగుల సహాయకులకు రిమ్స్‌లో అన్నదానం చేస్తున్నట్టు శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ అధ్యక్షులు వై. సాయి కిరణ్ రాజు తెలిపారు. మానవ సేవయే మానవ సేవకు భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. తమ ట్రస్టు నిర్వహించే సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అన్ని దానాలలో అన్నదానం ఎంతో పుణ్యకార్యమని చెప్పారు.మూగ జీవాల ఆకలి,దాహం కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో తీరుస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ సభ్యులు రామాంజనేయులు, నరసింహా, తేజ, పిచ్చమ్మ, ధరణి కుమార్, అనిల్ , హరి శంకర్, భార్గవ్ పాల్గొన్నారు.

# శ్మశాన వాటిక రహదారికి కృషిచేసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ ఎస్ వెంకటాపురం కాలనీలోని రంగంపల్లి, ఎగువపల్లి మద్దూరు కాలనీల ప్రజలు దాదాపు 20 సంవత్సరాల నుండి స్మశాన వాటికకు వెళ్లే రహదారిలో కంపచెట్లు అల్లుకుపోయి రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని అట్లూరు మండల టిడిపి యువనాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి స్మశాన వాటికకు ప్రజలు వెళ్లేందుకు శనివారం జెసిబితో రహదారి పునరుద్ధరణ పనులు టిడిపి కార్యకర్తలతో చేయించారు అడిగిన వెంటనే స్పందించి స్మశాన వాటికకు రహదారిని వేయించిన పాలకొండు రాజశేఖరరెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పరశురాముడు కోడికూతల శివ, మల్లెం కొండయ్య, కోటపాటి పెంచలయ్య, సుబ్బరాయుడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని కలిసిన వైఎస్ఆర్సిపి మున్సిపల్ పార్టీ కమిటీ సభ్యులు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని ఎర్రగుంట్ల మున్సిపల్ వైఎస్ఆర్సిపి పార్టీ కమిటీ సభ్యులు పేర్కొన్నారు శనివారం రాత్రి నిడుజివ్వి గ్రామంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ని కలిసి కేక్ కట్ చేసి శాలువ ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు , మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల మున్సిపల్ వైఎస్ఆర్సిపి పార్టీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుదీర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సిపి మున్సిపల్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులుగా కరిముల్లా ఎం కేశవ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా వి చెన్నకేశవరెడ్డి, షేక్ గౌస్ జి ఓబుల్ రెడ్డి ఓ సూర్య మోహన్ రెడ్డి, జి.నరేంద్ర రెడ్డి కార్యదర్శులుగా ఎస్ మాబువలి , కే ప్రభుదాస్ టి రమణారెడ్డి, కే.చంద్రశేఖర్ తో పాటు 12 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమించారు. వీరందరూ శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డిని కలిసి ఘనంగా సత్కరించారు. వైఎస్ఆర్ సీపి పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వారి ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతిపక్ష పాత్రను తప్పకుండా పాటిస్తామన్నారు. ప్రజలను ఇబ్బందులు పెడితే ధైర్యంగా ఎదుర్కొనే ప్రజలకు అండగా నిలుస్తామన్నారు.

# స్వామి, అమ్మవార్ల పూల అలంకరణకు సర్పంచ్ వితరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** శ్రావణ మాసం సందర్భంగా స్థానిక పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి, అమ్మవార్ల పూల అలంకరణకు సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు వితరణ చేశారు. శనివారం సర్పంచ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాస ఐదు శనివారాలకు సంబంధించి ప్రత్యేక పూల అలంకరణ కోసం రూ. 90 వేలు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రావణ మాసంలో ప్రతి ఒక్కరికీ మేలు జరగాలని, సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు హరిప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై డివిజినల్ స్థాయిలో విజయవంతముగా జరిగిన శిక్షణా తరగతులు

### ఏడిఏ నరసింహారెడ్డి

**కమలాపురం, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం పద్ధతులను రైతులకు చేరవేయుటకు రైతు సేవ కేంద్ర సిబ్బందికి ఈ తరగతిలో ఎంత దోహదపడుతాయని ఏవీ నరసింహారెడ్డి తెలియజేశారు.ప్రకృతి వ్యవసాయంలో పాటించవలసిన తొమ్మిది సూత్రాలను వివరించినారు. భూమిని 365 రోజులు వివిధ పంటలతో కప్పి ఉంచాలని, తేలికపాటి దుక్కులను సాగు చేసుకోవాలని, తెలిపారు. దేశవాళీ విత్తనాల ప్రాముఖ్యతను వివరించినారు. పశువులను వ్యవసాయంలో అనుసంధానం చేయాలి జీవ ఉత్రే రకాలను ఉపయోగించి నేలలోని సూక్ష్మజీవులను ప్రేరేపించాలి . మెరుగైన వ్యవసాయ పద్ధతులు మరియు కషాయాల ద్వారా చీడపీడల యాజమాన్యము పైన రైతులకు సరైన అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులు భూసారవ వృద్ధికి సూక్ష్మ జీవుల పెంపుదలకు పిఎండిఎస్ నవధాన్యాల సాగు దోహదపడుతుందని వివరించారు. వివిధ పంటలలో రసం పీల్చుపురుగుల నివారణకు జిగురు పూసిన పసుపు తెలుపు నీలి అట్టలను ఉపయోగించాలని అదేవిధంగా కంచె/ రక్షక/ సరిహద్దు పంటలను వేయడం ద్వారా ఒక పొలం నుంచి మరో పొలానికి పురుగుల ఉధృతిని తగ్గించవచ్చని, అంతర మరియు మిశ్రమ పంటల సాగును ప్రోత్సహించాలని తెలిపారు. ఆరోగ్యవంతమైన పంటలు పండించుటకు రైతులకు అవగాహన కల్పించుటకు వివిధ కషాయాల తయారీ,, విత్తన శుద్ధి కొరకు బీజామృతం తయారీ, ఘన మరియు ద్రవ జీవామృతం తయారీని, నీమాస్త్రం వేప గింజల కషాయం అన్ని రకాల కాండం తొలిచూపురుగుల నివారణ కొరకు అగ్నాస్త్రం తయారీని, పెద్దపురుగుల నివారణకు బ్రహ్మాస్త్రం,




దశపని ద్రావణం తయారీని మరియు అన్ని రకాల సిలింద్రనాస్ని తెగుళ్ళ నివారణ కొరకు పుల్లటి మజ్జిగ తయారీని డెమో ద్వారా వివరించడం జరిగింది. పంచగవ్య, కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం వంటివి గ్రోత్ ప్రమోటర్స్ గా ఉపయోగపడతాయని తెలిపారు. ఇవి మొక్క పెరుగుదలకు ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎం సరస్వతి, కిరణ్ కుమార్ రెడ్డి, భూషన్ కుమార్, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది, వెంకటరామిరెడ్డి లతా కుమారి, మరియు కమలాపురం మరియు వల్లూరు మండల రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

## దయాదుల మధ్య సంధి సఫలీకృతం



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** నగరంలోని మురాదియా పీఠం భూములపై హక్కులకు దాయాదుల మధ్య 35 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదాన్ని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మధ్యవర్త్యంతో తాహి రుల్లా ఖాద్రి, అక్మల్ పీరా ఇరువురితో చర్చించి, వివాదానికి శాశ్వత ముగింపు పలికారు. ఇరువురు ఆయన పరిష్కార మార్గానికి సమ్మతించి, రాజీ పత్రాలపై సంతకాలు చేసి రాజీకి అంగీకరించారు. ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేస్తూ శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలిసి దృశ్యాలువాతో సత్కరించి, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, కడప ప్రజల అభివృద్ధికి తాను, ఎమ్మెల్యే మాధవి కట్టుబడి కృషి చేస్తామని చెప్పారు.

## ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

### నక్కల వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చిన్నగురువలూరు గ్రామంలో ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థులకు నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కావ్య మాధురి, వసతి గృహ సంక్షేమాధికారి (వార్డెన్) పి.నాగకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కావ్య మాధురి మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరు మందులు తీసుకుని చికిత్స పొందాలన్నారు. డాక్టర్ కావ్య మాధురి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం మార్పుల మూలంగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముందస్తు వైద్య పరీక్షలు, వైద్య శిబిరం, చేపట్టడం జరిగిందని, హాస్టల్ విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మీకు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సలు పొందాలన్నారు. వ్యాధుల గురించి వైద్య సిబ్బందికి తెలియజేసి ఎప్పటికప్పుడు వైద్య చికిత్స పొందాలన్నారు. జూలై నెల ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని చూచించారు. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను గూర్చి ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్ టి. ప్రసాద్ వసతి గృహ సంక్షేమాధికారి పి.నాగకుమార్ , యం ఎల్ హెచ్ పి శివమ్మ, ఏఎన్ ఎం యు.చంద్రకళ ఆశాకార్యకర్తలు వెంకట సుబ్బమ్మ, గంగాదేవి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిపల్లిలో విద్యుత్ స్తంభం ఏర్పాటు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగు డిపల్లి లో కౌన్సిలర్ పురుషోత్తం డానియల్ కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి వార్డు పర్యటన లో భాగంగా పడిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం గురించి మున్సిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి ,చైర్మన్ వరప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా వారు విద్యుత్ అధికారులతో మాట్లాడి పాత స్తంభం స్థానం లో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని కోరగా విద్యుత్ అధికారులు వచ్చి పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు హర్షం వ్యక్తం చేయడమే కాక మనోహర్ రెడ్డి కి,వరప్రసాద్ కి,కౌన్సిలర్ పురుషోత్తం కి,కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి కి కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది

# ప్లాస్టిక్ నిషేధంలో ఇతర ప్రాంతాలను ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ నిషేధంలో ఇతర ప్రాంతాలను ఆదర్శంగా తీసుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మరియు డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్లాస్టిక్ అమ్మక వ్యాపార యజమానులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకుసమాజ హితం ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రొద్దుటూరుకు అతి సమీపంలో ఉన్న తాడిపత్రి పట్టణం ప్లాస్టిక్ నిషేధం వల్ల పట్టణ సుందరీ కరణ మురుగునీటి కాలువల పారిశుద్ధ్య వ్యవస్థ మెరుగుపడి ఎంతో అత్యంత సుందరంగా పట్టణం ఉందనడంలో ఒక సందేహం లేదన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రవి చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నష్టం చేకూరే అవకాశం ఉందని, కావున ప్లాస్టిక్ అమ్మకాలు నిలిపివేయాలని, రాబోవు మూడు నెలల కాలంలో పట్టణంలో ప్లాస్టిక్ నిషేధిత వస్తువులు పూర్తిగా కనుమరుగయ్యే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు. మున్సిపల్ అధికారులు దాడులు చేసి అపరాధ రుసుమును వసూలు చేయాలన్న ఉద్దేశం మాది కాదని అన్నారు ప్రొద్దుటూరు ప్లాస్టిక్ వ్యాపారులకు స్వయం సంకల్పం కలిగితేనే ఇది సాధ్యమవుతుందని తెలిపారు. మెప్మా అధికారులు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు బ్యాగులకు ప్రత్యామ్నాయంగా డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలు క్లాత్ బ్యాగులు తయారు చేస్తున్నారని వ్యాపారులకు ఎవరికి ఎంత అవసరమని తమ దృష్టికి తెస్తే తయారుచేసి మీకు పంపేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వ్యాపారులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధానికి 26 సంవత్సరాలు సందర్భంగా మాజీ జవాన్లకు సన్మానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం క్రీడా మంత్రిత్వ శాఖ, మైభారత్ (నెహ్రూ యువ కేంద్రం) కడప శాఖ మరియు అమ్మసేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో 26 సంవత్సరాల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో అమరులైన వీర జవాన్లను క్రమం తప్పకుండా స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని వెంకట రాముడు (విఆర్)జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు కల్నెల్ కందనూరు గోపి, కార్గిల్ యుద్ధ వీరుడు చింతలప్పల గారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందనూరు గోపి మాట్లాడుతూ భారత భూభాగాన్ని ఆక్రమించుకొనుటకు కుట్ర పన్నిన పాకిస్థాన్ కు మనదేశ సైనికులు పరాక్రమాన్ని రుచి చూపించిందని, ఆపరేషన్ విజయ్,పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టి యుద్ధంలో ఘనవిజయాన్ని సాధించిందన్నారు. ఈ సంద ర్భాన్ని పురస్కరించుకుని 26 జూలై తేదీన 'కార్గిల్ విజయ్ దివస్'ను దేశ వ్యా ప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరు దైవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించుకొనవలెనని గుర్తు చేశా రు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకట రాముడు, వాగ్దాడం శివ శంకర్ ,జన విజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్, ములపాకు నాగేశ్వర్ రెడ్డి, ఇమ్మడి శెట్టిసతీష్ బాబు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలను పరిష్కరించాలి

రాష్ట్ర ఇంధనశాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ని కలిసిన యూనియన్ నాయకులు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం తెలుగు నాడు విద్యుత్తు కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంధనా శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అపరిష్కృతముగ కల కార్మి కుల సమస్యలను చర్చించి విజ్ఞాపన పత్రాలు సమర్పించామని తెలియ జేశారు. ప్రధానంగా కరువు భత్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, విద్యుత్ ఉద్యోగులకు, పెన్షనర్స్ కు సబ్సిడీ ధరతో సూర్యగర్ సోలార్ పథకం కల్పించాలన్నారు . రాష్ట్ర మంత్రుల సబ్ కమిటీ సూచనలు వచ్చు వరకు జిల్లా సర్కిల్, డివిజన్ ఉద్యోగుల సీనియార్టీని ఉమ్మడి జిల్లా ప్రాతిపదికగా కొనసాగించాలని అన్నారు. కారుణ్య నియామకాలు మానవతా దృక్పథ కోణంతో పరిష్కరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య భీమా పథకం అమలు చేయాలని అన్నారు.

# రక్తదానం మానవత్వానికి నిదర్శనం

## వైవియు రిజిస్ట్రార్ డాక్టర్ పి.పద్మ



**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** కడప, అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవంలో భాగంగా ఏడవ రోజు నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో జేబీవీఎస్, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలు చురుగ్గా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి యోగి వేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పి. పద్మ, యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్. వెంకటరామిరెడ్డి, కళాశాల కరస్పాండెంట్ బి. మధుసూదన్ రెడ్డి, జేబీవీఎస్ వ్యవస్థాపకుడు ఎం. అశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. రెడ్డప్ప, వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి, రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్వి లు అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ డా. పి. పద్మ మాట్లాడుతూ రక్తదానం అనేది కేవలం ఓ జీవితం కాపాడే చర్య మాత్రమే కాదని అది మానవత్వానికి నిదర్శనం అని మహిళలు ఈ దిశగా ముందుకు రావడం ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. ఎన్. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఇన్ని అవగాహన కార్యక్రమాలు ఇన్ని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ యువతలో రక్తదానంపై ఇంకా అపోహలు తొలగిపోలేదని కావున యువత సన్మార్గంలో నడిచి రక్తదానంపై సరైన అవగాహనతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. కళాశాల కరస్పాండెంట్ బి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో మహిళలు రక్తదానంలో పురుషులతో సమానంగా పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ అనంతలక్ష్మి, విజయ్ కుమార్,సంస్థ సభ్యులు మోక్ష, అఖిలేష్, సిరి చందన, కీర్తన, తేజస్విని పాల్గొన్నారు

# ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన కల్పించండి

## రైతు సేవ కేంద్రం సిబ్బంది శిక్షణ కార్యక్రమం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగాహన కల్పించాలని రసాయనకి ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించండి అని రైతు సేవ కేంద్రం సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మూడవ రోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులకు ప్రకృతి వ్యవసాయం మీద శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులను ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని అలాగే తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించే విధంగా రైతులను వ్యవసాయంలో నిష్ణాథులను చేసే బాధ్యత ప్రతి ఒక్క రైతు సేవా కేంద్రం సిబ్బందిదే అని ఆయన తెలియచేసారు. ప్రకృతి సహజంగా పండించే పంటలకు మంచి ధరలు కూడా ఖచ్చితంగా దక్కే అవకాశం ఉందని ఆయన తెలియచేసారు. అలాగే ఖరీఫ్ సాగుకు సంబంధించి పంటలు సాగు చేసిన ప్రతియొక్క రైతు పొలం కచ్చితంగా ఈ పంట నమోదు చేయాలని తద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు నిజమైన రైతుకు పరిహారం దక్కే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం కింద పంటల బీమా చెల్లించి రైతులు నిశ్చింతగా ఉండేలా చేసే బాధ్యత ప్రతి ఒక్క సిబ్బందిది అని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో రైతులు సాగు చేసే ప్రతి పంటలో వచ్చే చీడ పీడలను గుర్తించి సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు తీసుకొనేలా రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. పంట బాగుంటేనే రైతు బాగుంటాడాని రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది అని ఇందుకు మీ అందరూ కష్టపడి పనిచేసి రైతుకు అండగా ఉండాలని సూచించారు. అవసరమైన మేరకే నత్రజని ఎరువును వాడాలని అనవసరంగా మోతాదుకు మించి వాడితే చీడ పీడల ఉధృతి పెరిగి పంట దెబ్బతినే అవకాశం ఉంది అని ఆయన తెలిపారు అందుకే ప్రకృతి వ్యవసాయం వైపు రైతును మళ్లించాలని మంచి నాణ్యమైన ఆరోగ్య కరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డివిజన్ పరిధిలో ఉన్న మండల వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ సిబ్బంది తప్పని సరిగా పంట సాగుచేసిన ప్రతి రైతు పొలం ఈ క్రాప్ లో నమోదు చేయాలని సిబ్బందిని కోరారు. ప్రతియొక్క ఆర్ ఎస్ కె సిబ్బంది తప్పని సరిగా రైతులకు అందుబాటులో ఉండాలని కోరారు. అలాగే ఈ పంట చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి జాగ్రత్తగా పొలాల్లో తిరగాలి అని తెలియచేసారు. అలాగే పులివెందుల లో ఉన్న నియోజకవర్గ స్థాయి అగ్రి టెస్టింగ్ లాబ్ గురించి అక్కడ నిర్వహించే విత్తన మరియు ఎరువుల నాణ్యత గురించి రైతులకు తెలియ చేయాలని లాబ్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు చెన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి, ఓబులేసు, చంద్రశేఖర్ రెడ్డి మరియు టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి, ప్రతాప్ శ్రీనాథ్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్రాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విజేతగా పెన్నా జోన్ జూనియర్ బాలికల జట్టు



**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** కడపలో నిర్వహించిన ఇంటర్–పెన్నా జోన్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ అత్యుత్తమ ఉత్సాహంతో పోటీ ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో కడప, అన్నమయ్య, శ్రీ సత్య సాయి జిల్లాల బృందాలు పాల్గొన్నాయి. హోస్ట్ జట్టు అయిన కడప జిల్లా, రెండు మ్యాచ్‌ల్లోనూ విజయవంతంగా పోటీపడి జోనల్ ఛాంపియన్‌గా అవతరించింది. మొదటి మ్యాచ్‌లో శ్రీ సత్య సాయి జిల్లాను 6–0 గోల్స్ తేడాతో ఓడించగా, తర్వాత అన్నమయ్య జిల్లాను 5–0 గోల్స్ తేడాతో ఓడించి తమ ఆధిపత్యాన్ని మరోసారి ప్రదర్శించిం ది. ఈ విజయాలతో కడప జట్టు, నెల్లూరు జిల్లాలో త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఇంటర్–జోనల్ మీట్‌కి అర్హత సాధించింది. ఈ జట్టులో ఎంపికైన ఆటగాళ్లు, ఆగస్టు 20వ తేదీ నుండి 30వ తేదీ వరకు బీహార్‌లో జరగబోయే అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ ఎఫ్ ) నిర్వహించే జాతీయ ఛాంపియ న్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ టోర్నమెంట్ ముగింపు వేడుకకు కార్తిక్ డెంటల్ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కార్తిక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ వయస్సులో ఆరోగ్య పరిరక్షణ ఎంత ముఖ్యమో ఆయన వివరిస్తూ, క్రమం తప్పకుండా క్రీడలలో పాల్గొనడం ద్వారా స్ట్రెస్, డిప్రెషన్ లాంటి సమస్యలపై పోరాడవచ్చని పేర్కొన్నారు. క్రీడల పట్ల బాలికల్లో కనిపించిన నిబద్ధత, నైపుణ్యం, పట్టుదలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సుధీర్, నిర్వాహకుడు అనిల్, వైఎస్ఆర్ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ ఎం శ్రీహరి, అన్నమయ్య జిల్లా కార్యదర్శి మురళీధర్ , శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి సలీం పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామికి విశేష పూజలు

### ప్రత్యేక అలంకారంలో అంజన్న



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శనివారం విశేష పూజలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనా మావళి, ఆకు పూజ, దళిత పూజ కైకర్యాల అనంతరం ఆంజనేయ స్వామి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు పండితులు మాట్లాడుతూ మధ్య పురం గ్రామంలో ఎంతో పురాతనమైన ఈ ఆంజ నేయ స్వామి ఆలయంలో ప్రతి శనివారం మంగళవారం విశేష పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకోవడం జరుగుతోందని అందులో భాగంగా శ్రావణమాసం శనివారం రోజుల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు శ్రీనివాసచార్య భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామాంజనేయనగర్‌లో పి 4 కార్యక్రమం గ్రామసభలు

### మునిసిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని రామాంజనే లో పీ 4 పైన వార్డ్ సభలు శనివారం నిర్వహించడం జరిగినది మున్సి పల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ ప్రజా ప్రతినిధులు మునిసిపల్ కమీషనర్ , సచివాలయం సిబ్బంది , మెప్మా సిబ్బం ది మరియు ప్రజలు హాజరయ్యారు ఈ సందర్భంగా కమీషనర్ నర సింహ రెడ్డి మాట్లాడుతూ పీ–4 ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశ్యం అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమన్నారు. ధనవం తులుగా ఉన్నవారుఉన్న ఫ్యామిలీలు అట్టడుగున ఉన్న కుటుం బాలను అన్ని విధాల సహకారం అందించేందుకు సహాయ పడగలను సపోర్టుగా ఈ కార్యక్రమ ఉద్దేశంఅన్నారు. అర్హత కలిగి అర్హుల లిస్ట్ లో లేకుంటే నమోదు చేసుకొనుటకు సచివాలయం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకో వచ్చు అనర్హులు ఎవరైనా ఉంటే జాబితా నుండి తొలగించుకో వచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వార్డులోని కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ నీటి సరఫరా సమస్య పరిష్కారం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రోటరీ పురం నందు గల భూగర్భ డ్రైనేజీ నీటి సరఫరా సమస్యను మున్సిపల్ కమిషనర్ డి. రాముడు పరిస్కరింప చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రా ముడు మాట్లాడుతూ రోటరీ పురం నందు భూగర్భ డ్రైనేజ్ సమస్య మా దృష్టికి రావడంతో సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా సంబంధిత సిబ్బందితో కలిసి భూగర్భ డ్రైనేజీ సమస్య నీటి సరఫరా సమస్యలను పరిష్క రించాలని తెలియజేస్తూ, పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఏ సమస్య తలెత్తిన తమ దృష్టికి వస్తే వెంటనే సమస్య పరిష్కారానికి మార్గం చూపు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన శ్రావణమాసం నరసింహుని పూజా కార్యక్రమాలు

### ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శ్రావణమాసం మొదటి శనివారం ప్రారంభంతో భక్తిశ్రద్ధలతో అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించామని ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. అభిషేక కార్యక్రమం అనంతరం, స్వయంభు నరసింహం స్వామికి అమ్మవారు దేవతామూర్తులకు తులసి ఆకుతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ శుక్రవారం 1/08/2025 వ తేదీన స్వాతి నక్షత్రం స్వామి వారి జన్మ నక్షత్రం కావున స్వామి కి ప్రత్యేక అభిషేక కార్యక్రమంఉంటుందిఅని అలాగే స్వాతి నక్షత్రం స్వామి కంకణం అలాగే స్వామి తాంబూలం అందిస్తామని ఆయన తెలిపారు,అలాగే ఆషాడమాసం లో అమ్మ వారు వాళ్ళ అమ్మ గారి ఇంట్లో ఉండి శ్రావణమాసం లో అత్త గారి ఇంటికి వస్తారు ఇపుడు అమ్మ వారు చాలా సంతోషం గా ఉంటారు కనుక అమ్మ వారిని శ్రావణమాసంలో అత్యధికంగా పూజించడం వలన ధన ప్రాప్తి,ఋుణ విముక్తి, కళ్యాణం, సంతానం ప్రాప్తి కలుగుతుందని, అలాగే శ్రావణమాసంలో విష్ణుదేవులకు అమ్మ వారిని చూసిన ఆనందంతో భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ ఉంటారు, ఈ మాసంలో వివాహం, కానీ గృహప్రవేశాలు భూమి పూజలు ఇతర ఏ శుభకార్యాలు చేసు కున్న వారికి అత్యధిక శుభ ఫలితాలు ఉంటా యని, అలాగే విష్ణుదేవులను, అమ్మవారు లను పూజించడం వలన ప్రతి ఒక్కరికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలియ జేశారు,తదుపరి అన్నదాన కైంకర్యం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## రేకలకుంట పంచాయతీలోని గ్రామాలలో నూతన వీధిలైట్లు ఏర్పాటు



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు బి.మఠం టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనలతో టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో రేకలకుంట పంచాయతీలోని చీకటివారి పల్లె, బాగాదుపల్లె, గొల్లపల్లి వాంపల్లి చెరువు,టి. రామాపురం ,డి. అగ్రహారం, గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో శని వారం క్రొత్త వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయ కులు పుటాల శివ యాదవ్, నాగిపోగు సుధాకర్, ఓబయ్య, లక్ష్మీ నరసయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నెట్లపల్లి చిన్న సుబ్బయ్య చిత్రపటానికి నివాళులు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** వైస్సార్సీపీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు నేట్లపల్లి శివరామ్ తండ్రి మాజీ సర్పంచ్ చిన్న సుబ్బయ్య శుక్రవారం రోజున పరమవదించారు. ఆరోజు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అందుబాటులో లేని కార ణంగా శనివారం పెద్దశెట్టిపల్లి వారి స్వగృహంలో సుబ్బయ్య చిత్రప టానికి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఇరు కుటుంబాల మధ్య ఉన్న పెద్దల నాటి బంధాన్ని అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, అలాగే చిన్న సుబ్బ య్య 1995 నద్యాలంపేట పంచాయితీ సర్పంచ్ గా ఉన్న సమయంలో పెద్దశెట్టిపల్లి, గంగారాం గ్రామల్లో గ్రావెల్ రోడ్లు,పాఠశాలల మరమ్మతులు చేయించి, పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజకీయ సేవలను స్మరించు కున్నారు, అనంతరం శివరామ్,రామాంజినేయులు సోదరులతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## కె. సి కెనాల్ ఒకటో నంబర్ కాలువకు నీటిని విడుదల చేసిన తెదేపా నాయకులు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలోని కేసి కెనాల్ ఒకటో నంబర్ కాలువకు కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్యం రవీంద్రా రెడ్డి మరియు తెదేపా నాయకులు నీటిని విడుదల చేశారు. ఈ సందర్బంగా కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్యం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు రైతుల ప్రయోజనార్ధం గౌరవ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశానుసారం ఖాజీపేట మండలం పరిధిలోని కేసీ కెనాల్ ఒకటో నెంబర్ కాలువకు నీటిని విడుదల చేసి రైతులు పంటలు సాగుచేసుకోవాలని తెలిపారు . తెదేపా మండల అధ్యక్ష్యులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ రైతే రాజు అన్న నానుడిని నిజం చేస్తూ రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం తెదేపా ప్రభుత్వం అని కొనియాడారు. ఖాజీపేట తెదేపా సీనియర్ కార్యకర్త పల్లె గంగాధర్ మాట్లాడితూ మండలంలోని చెరువులకు, కాలువలకు సకాలంలో నీటిని అందిస్తూ రైతు క్షేమం కోసం కృషి చేస్తూ పాడిపంటల సస్యశ్యామలం ద్వారా రైతులు ,గ్రామాలు తద్వారా రాష్ట్రాభివృద్ధి జరగాలన్న తపనతో ప్రభుత్వం ముందుకెళుతోందనీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సహకారంతో తాముకూడా ఈ కార్యక్రమంలో భాగమైనందుకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు. కార్యక్ర మంలో కేసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రెడ్డెం రవీంద్రారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, కెసి కెనాల్ ప్రెసిడెంట్ నల్లకొంగు వెంకటే శ్వర్లు రెడ్డి , ఖాజీపేట ఎంపీటీసీ దుగ్గిరెడ్డి సిద్దుగారి చంద్ర భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ నంద్యాల సుబ్బయ్య యాదవ్, తెదేపా నాయకులు పల్లె గంగా ధర్, పత్తూరు రిజ్వాన్ భాష, చెంద్రా రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బహుళ ప్రయోజన సౌకర్య గోదాములు పరిశీలన



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రైతుల కొరకు బహుళ ప్రయోజన సౌకర్య గోదా ములను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని కానుగు డూరు గ్రామ ంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరిపాల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సీఈఓ రామ్మోహన్ లు కలిసి పరిశీ లించారు. గోదాములు రైతుల కోసం చక్కగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ఇంకా కొన్ని సౌకర్యాలు కల్పించాలని కాంట్రాక్టర్ కు అధికారులు సూచిం చారు. రైతులు మించిన పంటను గోదాములలో నిలువ చేసుకు నేందుకు ఈ గోదాములు నిర్మించడం జరుగు తుందని తెలిపారు. తొందరలో ఈ గోదా ములను ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు

# రక్తదానంతో మరొకరికి ప్రాణదానం

**జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు**

**చెన్నూరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 74 మంది రక్తదానం**

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** రక్తదానం చేయడంతో మరొకరి ప్రాణాలను నిలబెడుతుందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. కడప,అన్నమయ్య జిల్లా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్త వారోత్సవాల రెండో వార్షికోత్సవంలో భాగంగా ఏడవ రోజు చెన్నూరు స్థానిక చౌడేశ్వరి దేవస్థానం వద్ద చెన్నూరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి డిఅర్ఓ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అనేది పుణ్యకార్యంగా భావించి రక్తదానం చేసేందుకు యువతి యువకులు ముందుకు రావడం ఎంతో గర్వకారణమని ఈ శిబిరం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ఉట్టి శ్రీకాంత్,సాదు సునీల్ లను ఆయన ప్రశంసించారు. అలాగే ఈ మరో అతిథిగా పాల్గొన్న అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ యువత రక్తదానం చేసేందుకు కృషి చేసి చెన్నూరులో 74 మంది రక్తదానం చేసి విజయవంతం చేయడం హర్షనీయమన్నారు. ఇంత దిగ్విజయంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి యువతి యువకులకు ఇంటి ఇంటికి తిరిగి రక్తదానం పై అవగాహన కల్పించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ సంవత్సరానికి కనీసం మూడుసార్లు రక్తదానం చేయడం ద్వారా శరీరంలోని రోగ నిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటారని కావున



ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. రక్తదాన శిభిరం కోఆర్డినేటర్స్ ఉట్టి శ్రీకాంత్,సాదు సునీల్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకతను చెన్నూరు మండలంలో విస్తరింప చేసేందుకు మున్ముందు చాలా కార్యక్రమాలు చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం భాస్కర్, వైద్యాధికారులు డాక్టర్ వినయ్ కుమార్,రాజశేఖర్,శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి దేవస్థాన సమితి అధ్యక్షులు అల్లీ శ్రీరామ్ మూర్తి,కమిటీ కార్యవర్గం,వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి, జేబీవీఎస్ వ్యవస్థాపకుడు అశోక్,పిహెచ్సి సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒడిబియ్యం అలంకారంతో వాసవి మాత

### – కుంకుమార్చన తదితర విశేష పూజలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీవాసవి కన్యకాపర మేశ్వరి దేవస్థానంలో వాసవిమాతకు ఒడిబియ్యం సామాగ్రితో అలంకరించి నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి ఉపాధ్యక్షురాలు కాం భోజి నిర్మల అన్నారు. శ్రావణ మాస మొదటి శని వారం సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రసాద్‌శర్మ నేతృత్వంలో పంచా మృతాభి షేకం,కుం కు మార్చన,మంత్ర పుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు చేశారు. అలాగే రాత్రి అమ్మవారికి ప్రాకా రోత్సవం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## "బాణ" సారధ్యంలో మండల వైసిపి పార్టీ

### మండల వైసీపీ అధ్యక్షులుగా వెంకట కొండారెడ్డి




**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** జగనన్న ఆశయ సాధన రాచమల్లు సారధ్యంలో వైసిపి పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొర్రపాడు గ్రామా నికి చెందిన దాత ట్రాన్స్ పోర్ట్ అధినేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజు పాళెం మండల అధ్యక్షులు బాణ వెంకట కొండారెడ్డి అన్నారు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి రాజుపాళెంమండల కమిటీ జాబితాను విడుదల చేశారు గత కొన్ని నెలలుగా వైసిపి మండల అధ్యక్షులుగా బాణ వెంకట కొండారెడ్డి పేరును ఖరారు చేస్తున్నట్లు ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నుంచి సంకేతాలు వచ్చాయి పార్టీకి విధేయుడుగా ఉంటూ సంఘ సేవ దాతగా పేరుగాంచినబాణవెంకట కొండారెడ్డి మండలవైసిపి పార్టీని సమర్థవంతంగా నడిపిస్తాడు అనే గట్టి నమ్మకంతో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఈయన పేరును ఖరారు చేశారు బాణ వెంకట కొండారెడ్డి వైసిపి మండలా ధ్యక్షులుగా ఉత్తర్వులు రావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొని సంబరాలు చేసుకున్నారు మండల అధ్యక్షుడు తో పాటు ఇద్దరు ఉపాధ్యక్షులు4 జనరల్ కార్యదర్శులు 5 మంది కార్యదర్శులు 10 మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్లతో వైసిపి మండల కార్యవర్గాన్ని నియమించింది ఈ సందర్భంగా బాణ వెంకట కొండారెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు కార్యకర్త లకాను అండదండలుగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తామన్నారు తన నియామకానికి సహకరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండల పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం



**వేంపల్లె, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు టిడిపి వేంపల్లె మండల మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా పాలన కంటే ఈ ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సుభిక్షంగా ఉన్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వం పెన్షన్ ని విడతలుగా పెంచి ఇచ్చిందన్నారు. కానీ తమ కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం ఒకేసారి రూ. వెయ్యి పెంచి ఇస్తుందన్నారు. పెన్షన్ పెంచిన ఘనత అప్పటి దివంగత ఎన్టీఆర్, ఇప్పటి ఏపి సిఎం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. అలాగే గతంలో అమ్మ ఒడి పథకం కేవలం ఇద్దరికే వర్తించేదని, అందులో కూడా ఎన్నో నిభందనలతో అమలు చేశారన్నారు. కానీ తమ ప్రభుత్వం ఒకే కుటుంబానికి చెందిన 5 మంది, 6 మంది పిల్లలకు తల్లికి వందనం నెరవేర్చిందని వెల్లడించారు. ఇవే కాకుండా ఉచిత గ్యాస్ సిలిండర్ తదితర పథకాలు అమలు చేస్తోం దన్నారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు సుపరిపాలన అందిం చినట్లు తెలిపారు.

## మానవత ఆధ్వర్యంలో భక్తులకు త్రాగునీరు ఏర్పాటు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గండి శ్రీవీరాంజనేయ స్వామి దర్శనానికి వెళ్తున్న భక్తుల కోసం త్రాగునీరు ఏర్పాటు చేశారు. శ్రావణమాసం శనివారాల్లో గండి శ్రీవీరాంజనేయ స్వామి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయని, పాదయాత్ర చేసే భక్త బృందాలకీ, భక్తులకు ఉచిత జల ప్రసాదాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అని ఆ సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి వెల్లడించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రీజనల్ ఛైర్మన్ చల్లా బాలాజీ సొంత నిధులతో ఈ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డా.యోగశ్వర బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ సర్వతమ ముఖా అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం కృషి

## జగన్మోహన్ రెడ్డి భ్రమలో బంధుత్వాన్ని మిత్రుత్వాన్ని మరచిన సతీష్ రెడ్డి

## వైకాపా నాయకుల విమర్శలపై ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కామెంట్స్

**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాయలసీమ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఇప్పటికే పూర్తి ప్రణాళికలతో అభివృద్ధికి బాటలు వేస్తోందని, వైయస్ జగన్మోహన్ రెడ్డి భ్రమలో బంధుత్వాన్ని మరియు మిత్రుత్వాన్ని మరచి సతీష్ రెడ్డి మాట్లాడుతున్నారని, చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ ని విమర్శించే అర్హత సతీష్ రెడ్డికి ఏమాత్రం లేదని ఇటీవల వైకాపా పార్టీ నాయకులు చేసినటువంటి విమర్శలపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ప్రతిస్పందించారు. వీటిలో భాగంగా రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సెక్స్ పథకాల అమలును ప్రశ్నిస్తామంటున్న నాయకులు ఎక్కడ అమలు కాలేదు తెలియజేయాలని, చిన్నచిన్న పొరపాటులతో ఎవరికైనా తల్లికి వందనం పొందని పక్షంలో తమ దృష్టికి తీసుకొస్తే పరిశీలిస్తామని, అన్నదాత సుఖీభవ అమలుకు పూర్తిస్థాయి కసరత్తు అనంత చివరి నాటికి లబ్ధిదారులకు నగదు జమవుతుందని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానున్నదని, రాష్ట్రంలో నిరుద్యోగ గణాంకాలను పరిశీలిస్తున్నామని, గత ప్రభుత్వంలోని ధాన్యం బకాయిలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వసతి దీవెన బకాయిలను కూటం ప్రభుత్వం చెల్లిస్తోందని, పార్టీలో ఉన్నప్పుడే సతీష్ రెడ్డి వ్యవహార శైలితో విసిగిన లోకేష్ బాబు అతని దరిచేరనీయలేదని, 2019లో పార్టీ మారిన సతీష్ రెడ్డిని గుర్తించుకొని మరి టార్గెట్ చేయాల్సిన పరిస్థితి లోకేష్ బాబుకు లేదని, పార్టీకి పనిచేశావన్న భావనతోనే శాసనమండలి సభ్యునిగా మండల డిప్యూటీ చైర్మన్ గా మరియు ఐదుసార్లు శాసనసభ అభ్యర్థిగా ప్రకటించి పార్టీ అండదండలు అందించిందని, తమ సమీప బంధువు మహిళా అని చూడకుండా మాధవి రెడ్డిని అనేక విధాలుగా దుర్భాషలాడిన అంజాద్ బాషా మరియు తమ్ముడు ను పక్కన పెట్టుకొని మరి విమర్శలు చేయడం దేనికి సంకేతం అని, 2019- 24 పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అదనంగా ఒక్క ఎకరానికైనా నీరు అందించలేదని, ఇటీవల మహానాడులో జరిగిన రాయలసీమ ఇరిగేషన్ పనులకు అవసరమైన నిధులను ఈ ఏడాది కాలంలోనే మంజూరు చేస్తామన్న హామీని చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగిందని, తన వ్యక్తిగత ఎజెండాతో పార్టీ మారిన సతీష్ రెడ్డితో పార్టీ శ్రేణులు ఏ ఒక్కరు వెళ్లలేదని కావున వైకాపా నాయకులు నోటిని అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని హితువు పలికారు.



# గోపాల స్వామి కొండలో వైభవంగా ప్రారంభమైన శ్రావణ మాస ఉత్సవాలు

## భక్తులకు మంచినీరు, అన్న ప్రసాదం ఏర్పాట్లు చేసిన ఆలయ ధర్మకర్త నందగోపాల్ రెడ్డి

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం లోని కొండూరు, రెడ్డిపల్లి, అట్లూరు గ్రామాల మధ్యన శ్రీ లంకమల అభయారణ్యంలో రెండు కొండల మధ్య కొండ గోపాల స్వామి కొలువై ఉన్నారు శనివారం ఎంతో వైభవంగా శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి ఆగస్టు 16 వ తేదీ వరకు 4 శ్రావణ శనివారాలు గోపాలస్వామి కొండ లో వైభవంగా జరగనున్నాయి తొలి శ్రావణ మాసం సందర్భంగా భక్తులు కొండపైకి శుక్రవారం నుండి శనివారం వరకు స్వామివారి క్షేత్రానికి చేరుకొని శనివారం భక్తులు గుండంలో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు స్వామివారికి తెల్లవారుజామున 4.30 గంటలకు అభిషేక అలంకరణ కార్యక్రమం తదుపరి బోవిల్ల కృష్ణారెడ్డి భక్త బృందం చే భజన కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు సురేష్ శర్మ, రమేష్ శర్మ లు ప్రత్యేకంగా బెంగుళూరు నుంచి తెచ్చిన పుష్పాలతో పుష్పాలంకరణ చేయడంతో కొండ గోపాల స్వామి కనువిందుగా దర్శనమిచ్చారు. కొండపైకి వచ్చిన భక్తులకు మంచినీరు, అన్న ప్రసాదాలు ఎక్కడ ఎలాంటి లోటు లేకుండా ఆలయ ధర్మకర్త బోవిల్ల నందగోపాల్ రెడ్డి , మాజీ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు



బోవిల్ల అమర్నాథరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పంపిణీ చేశారు కొండ క్రింద బాగాన గోపాలస్వామి కొండ ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అట్లూరు ఎస్సై రామకృష్ణ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# నేటి నుంచి ఏపీపీఎస్సీ డిపార్ట్ మెంటల్ పరీక్షలు

## పటిష్టంగా నిర్వహించాలి : డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు

కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ : జిల్లాలోని 3 పరీక్షా కేంద్రాల్లో ఏపిపిఎస్సి డిపార్ట్ మెంటల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి యం. విశ్వేశ్వర నాయుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ డిఆర్వో ఛాంబరులో.. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో నిర్వహించే డిపార్ట్ మెంటల్ పరీక్షల నిర్వహణపై... డిఆర్వో యం. విశ్వేశ్వర నాయుడు.. ఏపీపీఎస్సీ పరీక్షల జిల్లా ప్రత్యేక పర్యవేక్షకులు శ్రీ వి. బాబు రావు, అసిస్టెంట్ సెక్రటరీ మరియు శ్రీ టి. బి. భ్రమేశ్వర రావు, సెక్షన్ ఆఫీసర్ లతో కలిసి పరీక్షల విధులు కేటాయించిన లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో డిపార్ట్ మెంటల్పరిక్షలు. ఈ నెల 27వ నుండి ఆగస్టు 01వ తేది వరకు రెండు సెషన్లలో.. ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 03.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు మరియు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 03.00 గంటల నుంచి సాయంత్రం 06.00 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 08.30 గంటల నుండి 09.30 గంటల వరకు మరియు మధ్యాహ్నం 01.30 గంటల నుండి 02.30 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా





పరీక్షలను సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ ప్రతి సెంటర్లో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, వారి వెంట వచ్చే వారికి ఎలాంటి కొరత లేకుండా ఆయా పరీక్ష కేంద్రాల యాజమాన్యాలు అన్ని వసతులను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కడప నగర పరిధిలో 01, చింతకొమ్మ దిన్నె మండల పరిధిలో 02 పరీక్షా కేంద్రలతో కలిపి మొత్తం 03 కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వివరాలు ఈ విధంగా ఉన్నాయన్నారు. కడప నగర పరిధిలో 01కేంద్రం.. 1)శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, ఉక్కయపల్లి, కడప చింతకొమ్మ దిన్నె పరిధిలో 03లో కేంద్రాలు.. 2)కే.ఓ.ఆర్.యం మెమోరియల్ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, కృష్ణాపురం, తడిగొట్ల, చింతకొమ్మ దిన్నె మండలం.3) కే.యస్.ఆర్.యం కాలేజీ అఫ్ ఇంజనీరింగ్, కృష్ణాపురం, తడిగొట్ల, చింతకొమ్మదిన్నె మండలం. ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్సీ సెక్షన్ ఆఫీసర్లు, లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ప్లాట్లు- లేఅవుట్లను రెగ్యులరైజ్ చేయడానికి చివరి అవకాశం

## పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** అనుమతి లేని ప్లాట్లు మరియు లేఅవుట్లను రెగ్యులరైజ్ చేయడానికి కట్ ఆఫ్ ది డేటు చివరి అవకాశం కల్పించడం జరుగుతుందని పులి వెందుల పురపాలక కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా పత్రికాముఖంగా ఆయన తెలియ జేస్తూ ఎల్ ఆర్ ఎస్-2020 నిబంధనల్లో ముఖ్యమైన సవరణలు (జూలై 2025) కట్-ఆఫ్ తేదీ పొడిగింపు అనుమతి లేని ప్లాట్లు మరియు లేఅవుట్లను రెగ్యులరైజ్ చేయడానికి చివరి తేదీని 30-06-2025 వరకు పొడిగించారు. వాటికి సంబంధించిన అర్హత 30.06.2025 లోపు రిజిస్టర్ అయిన ప్లాట్లు మాత్రమే రెగ్యులరైజ్‌కు అర్హులు అవుతారని, లేఅవుట్‌లో కనీసం ఒక ప్లాట్ అప్పటికి అమ్మబడినట్టు ఉండాలని తెలియజేశారు.

# పునరుద్ధరించిన డి.సి.ఆర్.బి కార్యాలయం

## ప్రారంభించిన కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న డి.సి.ఆర్.బి కార్యాలయాన్ని ఇటీవల పునరుద్ధరించారు ఈ నేపథ్యంలో డి.సి.ఆర్.బి కార్యాలయాన్ని శనివారం కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్ జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రారంభించారు. అనంతరం పునరుద్ధరించిన డి.సి.ఆర్.బి కార్యాల యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఎస్.ఐ బి.వి కృష్ణయ్య, ఏ.ఎస్.ఐ రామచంద్రరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వాహన దారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు నడపరాదన్నారు, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

# వైసిపి అభిమానుల మధ్య చైర్మన్ వరప్రసాద్ జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వైసిపి కౌన్సిలర్లు నాయకులు అభిమానుల మధ్య పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం పులివెందుల మునిసిపల్ చైర్మన్ వర ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా, వైయస్ మనోహర్ రెడ్డి నివాసంలో పులివెందుల మునిసిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్జులా ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్టింగ్ చేశి, ఆయనకి శు భాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా అబి ,మానులు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు భగవంతుని ఆశీ స్సులతో మరెన్నో జరుపుకోవాలని ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలు అందించే విధంగా దేవదేవుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమం లో పులివెందుల మునిసిపల్ ఇంచార్జి వై ఎస్ మనో హర్ రెడ్డి, పులివెందుల పట్టణ్ణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ వెంకట రమణ ,పులివెందుల కో ఆప్షన్ దాసరి చెంద్రమౌళి , కౌన్సిలర్ పార్న పల్లి కిషోర్, కౌన్సిలర్ ఖాదర్ , కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ వెంకట పతి ,మాజీ కౌన్సిలర్ కావేటి చెలపతి ,తోటంశెట్టి హర, నాయ కులు ,వైస్సార్సీపీ కార్యకర్తలు,వర ప్రసాద్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మానవ జీవితంలో ముఖ్యమైనది రక్త గ్రూప్ నిర్ధారణ

### ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్




**పులివెందుల మేజర్‌న్యూస్ :** మానవ జీవితంలో రక్తగ్రూప్ నిర్ధారణ అతి ముఖ్యమైనది అని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తగ్రూప్ నిర్ధారణ కార్యక్రమాన్ని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం లో గాని, అత్యవసర శస్త్రచికిత్స, ప్రసవం లాంటి సమయాలలో రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలన్న లేదా ఏదైనా ప్రమాదాలలో అత్యవసరం లో రక్తం అవసరం అయినా ముందుగా రక్త గ్రూప్ తెలిసి ఉంటే ఆయా సమయాలలో ఉపయోగ పడుతుంది అని కావున ప్రతి ఒక్కరు రక్త గ్రూప్ నిర్ధారణ చేయించుకుని వీలైనంత వరకు ఏ సమయంలో అయినా సరే రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆయన విద్యార్థుకు సూచించారు. రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసిన వారు బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల,కోవరంగుంట పల్లి ప్రాథమిక వైద్యాశాల రామతులశమ్మ ఆసుపత్రి,బాలు క్లీనికల్ ల్యాబ్ ల ల్యాబ్ టెక్నీషియన్ లు సురేష్,శ్రావణి,జాన్, బలరాం, నరేష్ లు దాదాపు 360 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వారి వారి రక్తం గ్రూప్ వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణమాస తొలి శనివారం సందర్భంగా దేవదేవునికి విశేష పూజలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణమాస తొలి శనివారం సందర్భంగా దేవదేవునికి పట్టణంలోని ఆలయాలలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం, హౌసింగ్ బోర్డు లోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, పాత మార్కెట్ లోని లలితాదేవి రతనాల వెంకటేశ్వర స్వామి (అన్నా చెల్లెలు) ఆలయంలో ఆలయ మూలవిరాట్టులకు ప్రత్యేక గోక్షీర, పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, పూజలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

### లీలావతి చారిటబుల్ ట్రస్ట్ లో చైర్మన్ పుట్టినరోజు వేడుకలు



**లింగాల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాబీ వల్లెపు వరప్రసాద్ జన్మదిన శుభ సందర్భంగా. లింగాల మండలం ఇప్పట్ల గ్రామం వద్ద గల లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమం నందు నగిరి గుట్టకు చెందిన. వైఎస్ఆర్ సీపీ కార్యకర్త. కలందర్. ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని వేడుకుంటూ వృద్ధులు అనాథలైన వారికి వారి జన్మదిన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు. మున్నా.మహి. కార్తీక్. ఆది. ప్రేమ్ చందు. సిద్ధిక్. నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశానికి ఏపీజే అబ్దుల్ కలాం ఎనలేని సేవ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ కొనియాడారు స్థానిక జేమ్స్ స్కూల్లో శనివారం అబ్దుల్ కలాం –దేశానికి చేసిన సేవ లు అనే అంశంపై జరిగిన సమా వేశంలో ఆయన మాట్లాడారు. పేద కుటుంబంలో జన్మించిన కలాం మిస్సైల్ మెన్ గా కీర్తి ప్రతిష్టలు సంపాదించారన్నారు. సైంటిస్ట్ గా, భారత రాష్ట్రపతిగా దేశానికి ఎంతో సేవ చేశారని స్పష్టం చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యుడు , డాక్టర్ జమాల్వలి మాట్లాడుతూ కలాం జీవితాన్ని విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి చెందాలన్నారు. దేశం కోసం పాటుపడటానికి పూర్తిగా ప్రయత్నించాలన్నారు. జేమ్స్ స్కూల్ కర స్పాండెంట్ మజహర్ అలీ ఖాన్ మాట్లాడుతూ కలాం త్యాగజీవి అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు గంగ ప్రాజెక్టు దగ్గర జంగిల్ క్లియరెన్స్ పనులు

### – టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఎగువ నుంచి వస్తున్న కృష్ణ జలాలను తెలుగుగంగా ప్రాజెక్టుకి నింపి, డ్యామ్ నుంచి చుట్టు పక్కన ఉన్న వేల ఎకరాలకు ప్రతి ఎకరాకు నీరు అందించాలన్నదేశాశన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెలుగుగంగ ప్రాజెక్టు దగ్గర మరియు గుడిపాడు కాలువ పూడిక మరియు జంగిల్ క్లియరెన్స్ పనులను శనివారం ప్రారంభించిన టిడిపి మండల కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి. కార్యక్రమంలో తెలుగు గంగ ఏ ఈ వెంకటరమణ రెడ్డి, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, బోరెడ్డి నరసింహారెడ్డి, బోరెడ్డి వెంకటరెడ్డి, భూమిరెడ్డి పల్లె జయరామిరెడ్డి.

# నేడు తెలుగు భాషా పరిరక్షణ కార్యాచరణపై సదస్సు

**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ఈనెల 27 వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ప్రాంగణంలో తెలుగు భాషా పరిరక్షణ కార్యాచరణపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి (ఇన్‌చార్జ్) ఆచార్య అల్లం శ్రీనివాస రావు, ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి.వి.యన్. మాధవ్, విశిష్ట అతిథిగా యోగి వేమన విశ్వవిద్యాలయ కులసచివులు (ఇన్‌చార్జ్) ఆచార్య పుత్తా పద్మ, ప్రధాన వక్తగా యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, ఆత్మీయ అతిథులుగా వైయస్సార్ కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మార్కెట్ పెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ రెడ్డి, బిజెవైయం జాతీయ కార్యదర్శి పనతల సురేష్, సభా సమన్వయం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి చేస్తారన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తామన్నారు.

## నేడు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 27 ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలంలో భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీరకళ్యాణ్ రెడ్డి, భాష అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై.అహ్మర్ భాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు, పోటీలలో అండర్ 18 విభాగంలో (12/09/2007 – 11/09/2009)అండర్ 20 విభాగంలో (12/09/2005 – 11/09/2007) స్త్రీ పురుషులకు 100, 200, 400, 1000 మీటర్ల లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో క్రీడలలో పోటీలు నిర్వహించబడునని, ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని వివరించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఆగస్టు నెల 09,10,11వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు లో నిర్వహించబడే స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపిక చేపడుతారని తెలిపారు. ఇందులో 16 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెను వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు/ బర్త్ సర్టిఫికేట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని వివరించారు. మరిన్ని వివరాలకై 9949686586, 8019880995 సంప్రదించాలని సూచించారు.

## సూపర్ సిక్స్ లో ఆడబిడ్డ పథకాన్ని అమలు చేయండి

### ఆర్థిక భారం అని ఎన్నికల ముందు తెలియదా. ఐద్వా మహిళా సంఘం కడప నగర కన్వీనర్ పి. కామేశ్వరమ్మ డిమాండ్



**కడప సిటీ మేజర్‌న్యూస్ :** ఆడబిడ్డ కష్టాలు నేరుగా చూసామని ఎన్నికల ముందు చెప్పి ఆడబిడ్డ మహాశక్తి పథకం కింద నెలకు 1500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చినా కోటమీ ప్రభుత్వం ఇప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి భారం అవుతుందని చెప్పడం చాలా దుర్మార్గం మని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం పి కామేశ్వరమ్మ తెలిపారు శనివారం వారు జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆడబిడ్డ మహాశక్తి పథకం కోసం ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మాలని అంత డబ్బు ఎక్కడి నుంచి తేవాలని మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వాఖ్యాలు హాస్యాస్పదమని ఆమె తెలిపారు. సూపర్ సిక్స్ హామీల్లో పెట్టి మహిళల ఓట్లు దండుకొనే ముందు తెలియదా ఈ పథకం ఆర్థిక భారం అని ఆమె అన్నారు. ఆడబిడ్డల కష్టాలను నేరుగా మేము చూసామని చెప్పి ఇప్పుడు పి4 లో ఈ పథకాన్ని కలిపామని చెప్పడం మహిళలను మోసం చేయడమేనని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక అంచనా లేకుండానే ఎన్నికల ముందు హామీ ఇచ్చి మంచి ప్రభుత్వం అని చెప్పుకునే కూటమి ప్రభుత్వానికి మహిళా సంక్షేమాన్ని విస్మరించడం సిగ్గుచేటు అని అన్నారు. సూపర్ సిక్స్ లో మహిళ ఆడబిడ్డ మహాశక్తి పథకానికి పంగనామాలు పెడితే చూస్తూ ఊరుకోమని మహిళలందరినీ కలుపుకొని ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు ఈ సమావేశంలో మహిళా సంఘం నగర నాయకులు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైన రత్నాచల అంజన్నకు శ్రావణమాస విశేష పూజలు

## ఘనంగా కదిరి ఘాట్ రత్నాచల ఆంజనేయస్వామికి పూజలు



**పులివెందుల వేముల మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వేముల మండలం కణం కింద కొట్టాల గ్రామ సమీపంలోని కదిరి ఘాట్ నందు వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో మొదటి శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. పులివెందుల సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు మురళీ నేతృత్వంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, ఆకు పూజలు, ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత శాస్త్ర యు నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురైన ఈ ఆలయంలో మళ్లీ పూజలు శ్రావణమాసంలో ప్రారంభం కావడం విశేషమని కణం కింద కొట్టాలపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కణం కింద కొట్టాల గ్రామ సర్పంచ్ పాలెం రంగనాథ్, శ్రీనివాసులు, రాజశేఖర్, హిందూ ఐక్యవేదిక అధ్యక్షులు కొప్పల శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అల్లం రంగనాయకులు, హిందూ సంఘ నేత సిహెచ్ శ్రీనివాసులు, జర్నలిస్టు మల్లికార్జున, యు సి ఐ ఎల్ ఉద్యోగి పాలెం డిసిల్వా రాజ్ కుమార్, గురుడు మరింత మంది భక్తులు ముందుకు వచ్చి స్వామివారి పూజా కార్యక్రమాలు తిరిగి ప్రారంభమయ్యేందుకు కృషి చేశారు. మొదటి శనివారం శ్రావణమాస శనివారాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణాన్ని పులివెందుల పట్టణంలోని కే వెలమవారిపల్లె భజన బృందం సభ్యులు గంగయ్య నేతృత్వంలో ప్రత్యేకంగా హాజరై భజన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పలువురు మహిళలు అన్నప్రసాద తయారీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కణం కింద కొట్టాల పల్లె గ్రామ సర్పంచ్ , గ్రామస్తులు ఐక్యంగా తరలివచ్చి ఈ కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. పులివెందుల హిందూ సంఘ నాయకులు ఆధ్యాత్మికవేత్త సిహెచ్ శ్రీనివాసులు, హిందూ ఐక్యవేదిక అధ్యక్షులు కొప్పల శ్రీనివాసులు రెడ్డి, పార్లపల్లి రోడ్ లోని శ్రీ సాయిబాబా ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆయిల్ మిల్ శ్రీరామ్ తదితరులతో పాటు బ్రాహ్మణ పల్లె ప్రసాద్ రెడ్డి, ఇప్పట్ల మధుసూదన్ రెడ్డి, సోము ,రమేష్, అరటికాయల వ్యాపారి శ్రీనివాసులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీని వాసులు, కొప్పల శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో గుడి ఆవరణలో అన్నప్రసాద తయారీ కార్యక్రమం వితరణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. పులివెందుల చుట్టు పక్కల గ్రామానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తరించారు.

# కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా జోహార్లు

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కడప నగరం ఎర్రముక్కపల్లి సర్కిల్ వద్ద కార్గిల్ సైనికులకు కాకడలతో మాజీ సైనికుల జిల్లా అధికారి భక్తవత్సల రెడ్డి, ప్రెసిడెంట్ రమణయ్య, సైనికులు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 1990లలో, కాశ్మీర్లో వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా తలెత్తిన ఘర్షణలు, వీటిలో కొన్నింటికి పాకిస్తాన్ మద్దతు ఇవ్వడం, అలాగే 1998లో రెండు దేశాలు అణు పరీక్షలు నిర్వహించడం వంటివి యుద్ధ వాతావరణానికి దారితీశాయి. పరిస్థితిని తగ్గించే ప్రయత్నంలో, రెండు దేశాలు ఫిబ్రవరి 1999లో లాహోర్ ప్రకటనపై సంతకం చేశాయి, కాశ్మీర్ వివాదానికి శాంతియుత ద్వైపాక్షిక పరిష్కారాన్ని అందిస్తామని హామీ ఇచ్చాయి. చాలా చలిగా ఉండే శీతాకాలపు నెలలలో, భారతీయ మరియు పాకిస్తానీ గార్డులు ఇద్దరూ తమ పోస్టులను విడిచిపెట్టి, వసంతకాలంలో మాత్రమే తిరిగి వస్తారు. అయితే, 1998-1999 శీతాకాలంలో, పాకిస్తాన్ సైన్యం నుండి ఒక ఆకస్మిక దాడి జరిగింది మరియు అది ఎల్ ఓ సి ని దాటి భారతదేశం యొక్క కాశ్మీర్ భాగంలోకి ప్రవేశించింది. ఫిబ్రవరి 1999లో, శీతాకాలపు దండయాత్ర సమయంలోనే, లాహోర్ డిక్లరేషన్ భారతదేశం పాకిస్తాన్ మధ్య శాంతిపై ఆధారపడింది. కొన్ని నెలల తర్వాత రెండు దేశాల మధ్య కార్గిల్ యుద్ధం మొదలైంది. 1998-1999 శీతాకాలంలో, పాకిస్తాన్ సాయుధ దళాలలోని కొన్ని అంశాలు రహస్యంగా పాకిస్తాన్ దళాలకు పారామిలిటరీ దళాలకు శిక్షణ ఇచ్చి, వారిలో కొంతమంది ముజాహిదీన్ల ముసుగులో ఉన్నారని ఆరోపిస్తూ, ఎల్ వో సి లోని భారత వైపున ఉన్న భూభాగంలోకి పంపాయి. ఈ చొరబాటుకు "ఆపరేషన్ బదర్" అనే సంకేతనామం పెట్టారుబీ దీని లక్ష్యం కాశ్మీర్ మరియు లడఖ్ మధ్య సంబంధాన్ని తెంచడం, విస్తృత కాశ్మీర్ వివాద పరిష్కారం కోసం భారతదేశం చర్చలు జరపవలసి రావడం. ఈ ప్రాంతంలో ఏదైనా ఉద్రిక్తత కాశ్మీర్ సమస్యను అంతర్జాతీయీకరిస్తుందని, త్వరిత పరిష్కారాన్ని సాధించడంలో సహాయపడుతుందని పాకిస్తాన్ నమ్మింది. జమ్మూ కాశ్మీర్లో దశాబ్ద కాలంగా కొనసాగుతున్న తిరుగుబాటు యొక్క ధైర్యాన్ని పెంచడం మరొక లక్ష్యం అయి ఉండవచ్చు. ఇంకా, భారతదేశం పాకిస్తాన్ అనే రెండు దేశాల మధ్య రక్తపాత యుద్ధాలు జరిగాయి.కష్టతరమైన పర్వత ప్రాంతాలపై పోరాడాల్సిన భారత బలగాలకు ఈ యుద్ధాలు పెను సవాలుగా మారాయి. ఈ సవాలును ఎదుర్కొంటూ భారత సైనికులు అద్భుత ధైర్యాన్ని ప్రదర్శించారు. సుదీర్ఘ పోరాటం తర్వాత, నియంత్రణ రేఖ దాటి పాకిస్తాన్ దళాలను వెనక్కి నెట్టడంలో భారత సైన్యం విజయం సాధించింది. జూలై 14,1999 నాటికి, రెండు వైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అయితే, భారత సైనికుల త్యాగం వృథా కాలేదు. భారత సైన్యం యొక్క ఈ గొప్ప పోరాటం ప్రతి భారతీయుడి హృదయంలో స్థానం సంపాదించింధన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బదిలీ ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యమెందుకు ?

## -డిఈఓ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ నిలదీత

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** బదిలీ పొందిన ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యమెందుకని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ మాసంలో విద్యాశాఖ నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ పొందిన ఉపాధ్యాయులలో చాలామందికి జీతాలు చెల్లించలేదన్నారు. రెండు మాసాలుగా జీతాలు లేక బదిలీ పొందిన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి జీతాలను చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25వేల మంది, జిల్లావ్యాప్తంగా 2 వేల మంది ఉపాధ్యాయులు జీతాల చెల్లింపులకు నోచుకోక తీవ్ర అవస్థలను ఎదుర్కొంటున్నారన్నారు. బదిలీలు పూర్తయి 45 రోజులు దాటినా ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులలో చేసిన మార్పులపై ఇంతవరకు ఆర్థిక శాఖ అనుమతి పొందకపోవడం, కేడర్ స్ట్రెంత్, పొజిషన్ ఐడీల సమస్యను పరిష్కరించకపోవడం దారుణమన్నారు. బదిలీలపై కొత్త ప్రాంతానికి వెళ్ళిన ఉపాధ్యాయులు జీతభత్యాలు లేకపోతే ఎలా బ్రతకాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. రీ అపోర్షన్మెంట్, రేషనలైజేషన్ చేపట్టిన ప్రభుత్వం వాటికి అనుగుణంగా క్యాడర్ స్ట్రెంత్ ను రూపొందించి, పొజిషన్ ఐడీల సమస్యను పరిష్కరించడానికి రెండు నెలల సమయం అవసరమా ! అని వారు నిలదీశారు. బదిలీలు నిర్వహించి రెండు నెలలు కావస్తున్నా రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది ఉపాధ్యాయులు బదిలీ పొంది రిలీవింగ్ కు నోచుకోలేదన్నారు. ప్రతిష్టాత్మకంగా మోడల్ స్కూల్స్ ను ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలలో ఐదు మంది ఉపాధ్యాయులను నియమిస్తామని ప్రకటించినప్పటికీ, బదిలీలు పొంది రిలీవింగ్ పొందకపోవడం వల్ల కొన్ని పాఠశాలలో ఇద్దరు ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. దీంతోపాటు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులను బోధనకంటే బోధనేతర కార్యక్రమాల్లోనే ఎక్కువగా భాగస్వాములను చేస్తున్నదని ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుండే యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం, లీడర్షిప్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయబోమంటూనే రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం బోధనేతర కార్యక్రమాలలోనే భాగస్వాములను చేస్తున్నదన్నారు. విద్యా కిట్లు అప్లోడ్ చేయడంతో పాటు నిరంతరం వివిధ యాప్ లలో విద్యార్థుల, పాఠశాల సమాచారాన్ని అప్లోడ్ చేయవలసి వస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పాఠశాలలను మూసివేసే కుట్రలో భాగంగానే ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నట్లు భావించాల్సి వస్తున్నదన్నారు. యాప్ ల పేరుతో పేద విద్యార్థులకు విద్య అందకుండా చేయడం ఎంతవరకు సబబు అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులలో నెలకొని ఉన్న ఆందోళనను గుర్తించి, తక్షణం ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడాన్ని మానుకొని బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తక్షణం క్యాడర్ స్ట్రెంత్ సమస్యను పరిష్కరించి, బదిలీ పొందిన ఉపాధ్యాయులకు పొజిషన్ ఐడీలను క్రియేట్ చేసి తక్షణం జీతాల చెల్లింపులకు చర్యలు చేపట్టాలన్నారు. బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని, అవసరమైన చోట్ల విద్యా వాలంటీర్లను నియమించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

# జయరాంను బైక్‌లతో ఢీకొట్టిన ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి

## ఎన్.ఎం.యు. నేతల డిమాండ్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆలంఖాన్ పల్లి లో బైక్ లలో అతి వేగంగా వచ్చి శుక్రవారం రాత్రి కడప డిపో ఎన్. ఎం.యు. అధ్యక్షులు టి. జయ రామయ్య ను ఢీకొట్టి పారిపో యిన ఆకతాయిలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.శనివారం నగరంలోని ఆర్టీసీ ప్రాంతీయ వైద్యశాలలో చికిత్స పొందుతున్న జయరాంను పలువురు ఎన్.ఎం.యు నాయకులు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎన్.ఎం.యు. కడప డిపో కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు మాట్లాడుతూ కొందరు అల్లరి మూకలు, గంజాయి బ్యాచ్ లు ద్విచక్ర వాహనాల పై అత్యంత వేగంగా వెళుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు.6 బైక్ లో వేగంగా వచ్చిన అల్లరి మూకలలో 2 బైక్ లలో ఉన్నవారు విధులు ముగించుకుని ద్విచక్ర వాహనం పై ఇంటికి వెళ్తున్న ఆయన్ను ఢీకొట్టి బైక్ లు తీసుకుని పారిపోయారని తెలిపారు.అదే సమాయానికి పోలీసులు అక్కడకు రావడం కూడా జరిగిందని అప్పటికే వారు పారిపోయారని తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.జయరాంను ఆర్టీసీ ఈడి రిటైర్డ్ పిఏ శ్రీనివాసులు,ఎన్.ఎం.యు జాయింట్ సెక్రటరీలు సి.లక్ష్మి రెడ్డి,ఓవిఎస్ రెడ్డి, సారథి తదితరులు పరామర్శించారు

# స్నేహితుల మధ్య చైర్మన్ వరప్రసాద్ జన్మదిన వేడుకలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందల పట్టణంలో నా చిన్ననాటి స్నేహితుడు పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా మా ఫర్నిచర్ కార్యాలయం నందు పుట్టిన రోజు వేడుకలు స్నేహితులమందరము కలిసి కేక్ కటింగ్ చేసి సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ వరప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని స్నేహితులు ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి వరప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో (సోపాల వీర) గంగల వీరాంజనేయులు , ఓ రసూల్ అంబకపల్లి నారాయణస్వామి', కొంగనపల్లి రవి ,ఫ్లెక్సీ రత్నం ,ఆల మూరు పెద్ద వీరయ్య ,కౌన్సిలర్ మల్లికార్జున, విజయ భాస్కర్ రెడ్డి, కోడిగుడ్ల సంపత్ ,ఈశ్వరయ్య, స్వామి దాసు , స్నేహితులు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవా తత్పరుని జన్మదిన వేడుకలు

## ప్రజల అభిమాన నాయకుడు వరప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జన్మదినని పురస్కరించుకొని శనివారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో వైకాపా పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు మరియు నాలుగవ వార్డు పార్నపల్లి కిషోర్ ఏర్పాటు చేసిన కేక్ ను వైయస్ మనోహర్ రెడ్డి, వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి, పార్నపల్లి కిషోర్ లు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో వైయస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి, ప్రతి ఒక్కరి ఆదరభిమానానికి సంపాదించుకున్న సేవ తత్పరుడు, ప్రతి ఒక్కరిని అభిమానంతో పలకరిస్తూ హక్కున చేర్చుకుని నాయకుడు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జన్మదిన పురస్కరించుకొని దుశాల్వా, గజమాలతో సత్కరించి ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు భగవంతుని ఆశీస్సులు, సకల దేవతల అనుగ్రహంతో మరియు వైయస్ కుటుంబీకుల ఆశీస్సులతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ప్రజాదరణ పొందుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు భగవంతుడు అనుగ్రహించాలని వేడుకుంటూ, వారికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, మున్సిపల్ కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ సిబ్బంది అభిమానులు తదితరులు పాల్గొన్నారు